




మెట్రో ఉదయం

జాతీయ తెలుగు దిన పత్రిక

సంపుటి : 12 సంచిక :165 వెల: 3/-

శనివారం 25 ఏప్రిల్ 2026 | SIMULTANEOUSLY PUBLISHED FROM KURNOOL AP & TS, BENGALURU, MUMBAI, CHENNAI, KERALA, PATNA, KOLKATA & DELHI | www.metroudayam.com | పేజీలు 12


## రాజమండ్రి కోర్టు వద్ద ఉత్కంఠ

- ఎమ్మెల్సీ అనంతబాబు అరెస్ట్
- కాకినాడ సర్పవరం పోలీస్ స్టేషన్‌కు తరలింపు

రాజమండ్రి,ఏప్రిల్24 డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబును రాజమహేంద్రవరం కోర్టు ప్రాంగణంలో పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఆయనను అరెస్టు చేయడం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ కేసు మొదటి నుంచీ వివాదాస్పదంగానే కొనసాగుతోంది. తాజాగా బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణకు అనంతబాబు,

➤ మిగతా 2వ పేజిలో..

# గొడ్డలి పార్టీతో జాగ్రత్త సుమీ




## భారీ ఓటింగ్ బిజెపి అధికారానికి సూచిక

- టిఎంసి పూర్తి మహిళా వ్యతిరేక పార్టీ
- ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు

కోల్‌కతా, ఏప్రిల్ 24 పశ్చిమ బెంగాల్‌లో నమోదైన భారీ పోలింగ్.. రాష్ట్రంలో మమత ఆధ్వర్యంలోని టీఎంసీ జంగిల్ రాజ్ పాలనకు అంతం అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. బెంగాల్‌లోని డుమ్ డుమ్‌లో శుక్రవారం జరిగిన బీజేపీ ప్రచార సభలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడి టీఎంసీ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమ బెంగాల్‌లో గురువారం జరిగిన తొలి దశ ఓటింగ్‌లో భారీ స్థాయిలో పోలింగ్ నమోదైన సంగతి తెలిసిందే. ఈ అంశంపై కూడా మోదీ మాట్లాడారు. తొలి

➤ మిగతా 2వ పేజిలో..

- కిల్లర్ పార్టీ నేతలు కొత్త ఎత్తుగడలు
- వారి వ్యూహాలకు తగ్గట్లుగా ఉండాల్సిందే
- ఎంతటి దారుణాలకైనా తెగించేస్తున్నారు
- క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో పార్టీ అధినేత చంద్రబాబు



అమరావతి,ఏప్రిల్ 24 వైసిపి రాజకీయ కుట్రలతో అప్రమత్తంగా ఉండాలని టిడిపి శ్రేణులనుఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. కిల్లర్ పార్టీతో టీడీపీ నేతలు అందరూ జాగ్రత్తగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. కిల్లర్ పార్టీ ఆలోచనా విధానాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేసి కౌంటర్ ఇవ్వాలని పిలుపునిచ్చారు.ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో కిల్లర్ పార్టీ దారుణాలకు తెగబడుతోందని.. వారి ఆగడాలు చెల్లనివ్వమని హెచ్చరించారు. జగన్ అండ్ కో రోడ్ల మీదకు వస్తారని, రెచ్చగొడతారని, రప్పా రప్పా అంటారని, ప్రజలను ఇబ్బందులు పెడతారని, చర్యలు తీసుకుంటే రాజకీయ కక్ష అంటారని ఎద్దేవా చేశారు. శుక్రవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో క్లస్టర్ ఇన్‌చార్జ్‌ల శిక్షణా తరగతులకు ముఖ్యమంత్రి హాజరయ్యారు. శిక్షణా తరగతులకు వచ్చిన క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో కాఫీ కబుర్లు కార్యక్రమం నిర్వహించి.. వారికి పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. పార్టీ సిద్దాంతాలు, సంస్థాగత బలోపేతం, ప్రభుత్వ పథకాల వంటి అంశాలపై సీఎం చంద్రబాబు మార్గనిర్దేశర చేశారు. ప్రతి కార్యకర్తను నాయకుడిగా తీర్చిదిద్దు తామని... కేడర్ దాన్ని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. సమకాలీన రాజకీయాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని సీఎం దిశానిర్దేశర చేశారు. అధికారం కోల్పోయిన తర్వాత కూడా వైసీపీ చేస్తున్న అరాచకాలను

➤ మిగతా 2వ పేజిలో..

# రాష్ట్రంలో 706 పురాతన ఆలయాల పునర్నిర్మాణం

**రూ.800 కోట్లకు పైగా నిధులు కేటాయించాం**

**మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడి**



నెల్లూరు,ఏప్రిల్24 రాష్ట్రంలో 706 పురాతన ఆలయాల పునర్నిర్మాణానికి రూ.800 కోట్లకు పైగా నిధులు కేటాయించామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. శుక్రవారం కృష్ణపట్నంలోని శ్రీ సిద్ధేశ్వర స్వామి ప్రాచీన దేవాలయ పునరుద్ధరణకు మంత్రి శంకుస్థాపన చేశారు. నిపుణుల బృందంతో కలసి ఆలయాన్ని మంత్రి ఆనం, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాబోయే రెండేళ్లలో రూ.750 కోట్లు కేటాయించి భజన మందిరాల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. గోదావరి పరిసర ప్రాంతాల్లో ఉన్న 43 ఆలయాలకు కూటమి ప్రభుత్వం రూ.52 కోట్లు వెచ్చించిందని మంత్రి వెల్లడించారు. ఆలయాల పునర్నిర్మాణం అపూర్వమైన ఘట్టమని అభివర్ణించారు. కూటమి ప్రభుత్వం హిందూ జనోద్ధరణకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఆలయాల విశిష్ఠతను కాపాడటంలో కూటమి ప్రభుత్వం దేశంలోనే మొదటి స్థానంలో ఉందని తెలిపారు. గత ప్రభుత్వంలో దీపారాధనకు కూడా ఆలయాలు నోచుకోక పోవడం బాధాకరమన్నారు. 10, 11 శతాబ్దాల కిందట గండగోపాలపురంగా పిలువబడ్డ ఈ ప్రాంతంలో సిద్ధేశ్వర ఆలయాన్ని నిర్మించారని తెలిపారు. ఆలయాల పునర్నిర్మాణం త్వరతిగతిన జరగాలని ఆదేశించినట్లు చెప్పారు. ఆలయాల పునర్నిర్మాణం కోసం శ్రమిస్తున్న కేంద్ర పురావస్తు శాఖ అధికారులను కూటమి ప్రభుత్వం అభినందిస్తోందని మంత్రి తెలిపారు. బ్యాంకుల్లో ఉన్న ఆలయాల ఫిక్సిడ్ డిపాజిట్లను ఎట్టి

➤ మిగతా 2వ పేజిలో..

## ఆమ్‌ఆద్మీ పార్టీకి భారీ షాక్

**బిజెపిలో చేరుతున్న రాఘవచద్దా తదితరులు**



హైదరాబాద్, ఏప్రిల్ 24 ఆమ్‌ఆద్మీ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ రాజ్యసభ సభ్యుల్లో ముగ్గురు పార్టీకి గుడ్‌బై చెప్పి.. బీజేపీలో చేరబోతున్నారు. వీరిలో ప్రస్తుతం రాజ్యసభ ఆప్ డిప్యూటీ లీడర్ అశోక్ కుమార్ మిట్టల్ కూడా ఉన్నారు. ఇటీవలే రాఘవ్ చద్దాను రాజ్యసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పదవి నుంచి తొలగించిన ఆప్.. ఆయన స్థానంలో అశోక్ మిట్టల్‌ను నియమించింది. కానీ, ఇప్పుడు ఆయన కూడా పార్టీని వీడి బీజేపీలో చేరబోతున్నారు. ఈ విషయాన్ని ఆప్ రాజ్యసభ సభ్యుడు, ఆ పార్టీ బహిష్కృత నేత రాఘవ్ చద్దా వెల్లడించారు. శుక్రవారం రాఘవ్ చద్దా, అశోక్ కుమార్ మిట్టల్, సందీప్ పాఠక్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా తాము ఆమ్ ఆద్మీ పార్టీకి రాజీనామా చేసి, బీజేపీలో చేరబోతున్నట్లు

➤ మిగతా 2వ పేజిలో..

## ఎపిలో ఠారెత్తిస్తున్న ఎండలు

- భానుడి భగభగలతో జనం బెంబేలు
- మరితం ఉష్ణోగ్రతలు పెరుగుతాయన్న ప్రఖర్ జైన్

విజయవాడ,ఏప్రిల్24 ఆంధ్రప్రదేశ్‌లో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. భానుడు భగభగలాడు తున్నాడు. ఏపీవ్యాప్తంగా ఎండల తీవ్రత రికార్డు స్థాయిలో నమోదవుతోంది. ఎండ తీవ్రతకు తోడు ఉక్కపోతతో జనం అల్లాడిపోతుండగా, ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తాజాగా మరో హెచ్చరిక జారీ చేశారు. రాబోయే 24 గంటల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో గాలిలో వేడి పెరిగి తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని తెలిపారు. శుక్రవారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మార్కును దాటేశాయి. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరులో అత్యధికంగా 45.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని తెలిపారు. కర్నూలు జిల్లాలో 43.7 డిగ్రీల నమోదైందని చెప్పారు. రాష్ట్రంలోని సుమారు 207 మండలాల్లో ఉష్ణోగ్రతలు 41కంటే ఎక్కువగా నమోదయ్యాయని వెల్లడించారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. తీర ప్రాంతాల్లో ఉక్కపోత ఎక్కువగా ఉంటుందని,



➤ మిగతా 2వ పేజిలో..



## బీహార్ రాజకీయాల్లో వేడి

- ఎన్డీయేపై తేజస్వీ యాదవ్ తీవ్ర విమర్శలు
- నితీశ్‌పై బీజేపీ ఒత్తిడి ఆరోపణలు
- కొత్త సీఎం సామ్రాట్ చౌదరికి అభినందనలు, కానీ హెచ్చరికలు
- అసెంబ్లీలో వాగ్వాదం.. సభకు అంతరాయం

హైదరాబాద్, ఏప్రిల్ 24 బీహార్ రాజకీయాల్లో మళ్లీ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. రాష్ట్రంలోని అధికార ఎన్డీయే కూటమి ప్రభుత్వంపై ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా నితీశ్ కుమార్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించేలా బీజేపీ ఒత్తిడి తీసుకువచ్చిందని ఆయన ఆరోపించారు. రెండు దశాబ్దాల పాటు రాష్ట్రాన్ని నడిపిన నాయకుడిని రాజకీయంగా ముగించారని పేర్కొన్నారు. అసెంబ్లీలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ప్రతిపక్ష నేతగా మాట్లాడిన తేజస్వీ యాదవ్, కొత్తగా బాధ్యతలు చేపట్టిన సీఎం

➤ మిగతా 2వ పేజిలో..



## విద్యుత్ శాఖను విధ్వంసం చేసిన వైసిపి

- తొమ్మిదిసార్లు ఛార్జీలు పెంచి భారం మోపారు
- 18మందికి మంత్రి కారుణ్య నియామకాలు అందచేత

తిరుపతి,ఏప్రిల్24 లాభాల్లోని విద్యుత్ శాఖను వైసీపీ ప్రభుత్వ హయాంలో విధ్వంసం చేశారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు.. తొమ్మిదిసార్లు విద్యుత్ చార్జీలను పెంచి.. ప్రజలతో కట్టించిన వైసీపీకి విద్యుత్ కొనుగోళ్లపై మాట్లాడే నైతిక హక్కు లేదని రవికుమార్ విమర్శించారు. ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో 18 మందికి కారుణ్య నియామక పత్రాలను సీఎండీ శివశంకర్,

➤ మిగతా 2వ పేజిలో..

# రైల్వేలో నాసిరిక ఆహార పదార్థాల అమ్మకాలు

- **క్యాటరింగ్ ఆహారాలను పట్టించుకోకుండా కార్యాలయ నీకె పరిమితి అయిన అధికారులు**

అనంతరం జిల్లా, గుంతకల్లు (ఉదయం) న్యూస్ :
గుంతకల్లు డివిజన్ కేంద్రంలో అల్పాహారాలు, ఆహారాలు నాసిరకంగా ఉన్నాయి అంటూ పలురు ప్రయాణికులు ఉదయం న్యూస్ ప్రతినిధికి సమాచారం అందించారు. ప్రయాణికుల ఫిర్యాదు మేరకు ఉదయం ప్రతినిధి శుక్రవారం స్వయంగా పరిశీలించి సంబంధిత యాజమాన్యంతో మాట్లాడడం జరిగింది. ఉడికి ఉడకనివ్వడా, ఎండిపోయిన లెమన్ రైస్, పరిమాణంలో లేని ఎగ్ బిర్యానీ, అనుమతులు లేని సమోసా,



వాడకూడని ఆయిల్, ప్రభుత్వ నిబంధనలకు అధికంగా నీటి బాటిల్ ని అమ్మడం, నిబంధనలకు విరుద్ధంగా వంట గ్యాస్ ని ఉపయోగించడం తదితర అంశాలు వెలుగు చూశాయి. 350 గ్రాములు ఉండాల్సినటువంటి ఎగ్ బిర్యానీ కనీస తూకం కూడా లేకపోవడం దారుణం. ఎగ్ బిర్యానీలో అందించేటువంటి టమోటా చారు నాసిరకంగా ఉంది. వడ 15 రూపాయలు అయినప్పటికీ తూకంలో తక్కువ ఉన్న విషయం వేరొకటైనా కనీసం ఉడకకపోవడం ధరణం. చూపడానికి ఒక బియ్యం వండడానికి వేరొక బియ్యం. ప్రయాణికులను దోచుకుంటున్న యాజ



మాన్యాలపై ఎటువంటి చర్యలు తీసుకోకపోగా క్యాటరింగ్ స్టాల్ ఇన్స్పెక్టర్ వారితో నేను మాట్లాడతాను అని సమాధానం చెప్పడం చెప్పడం పట్ల స్టాల్ యాజమాన్యం చేస్తున్న నిర్వాకం ఆయన దృష్టికి రాకపోవడం దారుణమని పలువురు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. నిరంతరం పరిశీలించాల్సి



నటువంటి ఉద్యోగి ఇంత నిర్లక్ష్యంగా మాట్లాడడానికి ఏమిటో మరి? వారానికి ఒక్కసారి అయినా ఆయన పరిశీలించి ఉంటే ప్రయాణికులకు నాణ్యమైనటువంటి ఆహారం దొరికే పరిస్థితి ఉంటుంది అని సీనియర్ అధికారులు తెలుపుతున్నారు. ఏదేమైనా రేటుకు తగ్గ నాణ్యమైన భోజనం ఇవ్వకుండా ప్రయాణికులను మోసం చేయడం దారుణమైన విషయమని పలువురు ప్రయాణికులు రైల్వే అధికారాలను కోరుకుంటున్నారు. ఈ విషయమై డీసీఎం మనోహర్ కృష్ణాను వివరణ అడగగా సంబంధిత స్టాలను పరిశీలించి రైల్వే నిబంధనల మేరకు స్టాల్ నిర్వహించకపోతే చట్టపరిమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.




# పునుగోడులో ప్రకృతి వ్యవసాయంపై క్షేత్ర స్థాయి శిక్షణ



కనిగిరి మెట్రో ఉదయం ::: ఏప్రిల్ 24
కనిగిరి మండలంలోని పొనుగోడు గ్రామంలో రైతు సాధికారిక సంస్థ ఆధ్వర్యంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి రెండో రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్ర సందర్శన చేపట్టి, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పంటల సాగు చేయడం పై ప్రాముఖ్యత వివరించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి షేక్ జైనులాబ్దీన్ అధ్యక్షత వహించారు. గ్రామానికి చెందిన రైతు గొట్టిముక్కల సుమతి సాగు చేస్తున్న పొలాన్ని సందర్శించి, ఏటీఎం (ఘావీ) మరియు ఏ గ్రేడ్ విధానాలను ప్రత్యక్షంగా చూపిస్తూ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఘన జీవామృతం, బీజామృతం, ద్రవ జీవామృతం తయారీ విధానాలను ప్రదర్శన రూపంలో చూపించి, వాటి ప్రయోజనాలను వివరించారు. ఈ పద్ధతుల ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడటం, ఖర్చులు తగ్గడం, దిగుబడులు పెరగడం వంటి ప్రయోజనాలు



ఉంటాయని తెలిపారు. అనంతరం ఆంధ్రా పార్వతి నిర్వహిస్తున్న నారాయణస్వామి బయో రీసెర్చ్ సెంటర్‌ను సందర్శించి, అక్కడి నిర్వహణ విధానాన్ని పరిశీలించారు. రైతు సేవా కేంద్రం మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కలిసి గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి ఉన్న రైతులను గుర్తించి, వారికి ఈ పద్ధతులను అమలు చేయించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి గ్రామ స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహించి, ఎంపిక చేసిన రైతుల పంటల పురోగతిని పరిశీలిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎల్. మాల్యాద్రి, ఏపీ సీఎన్ఎఫ్ ఎఫ్ఎమ్‌టీఎన్ రమణమ్మ, వివిధ గ్రామాల రైతు సేవా కేంద్రం సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు





దేవీపట్నం , ఏప్రిల్ 24: మెట్రో ఉదయం న్యూస్ ప్రతినిధి స్థానిక పంచాయతీ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ ఎస్.సల్మాన్ రాజ్ ఆధ్వర్యంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా, గ్రామాల అభివృద్ధిలో పంచాయతీల పాత్రను గుర్తుచేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు, మండల అధ్యక్షులు చారపు వెంకటరాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధికి పంచాయతీరాజ్ వ్యవస్థ వెన్నెముక వంటిదని కొనియాడారు. సమిష్టి కృషితోనే గ్రామాభివృద్ధి సాధ్యమని, ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ఇందుకూరుపేటను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎస్. సల్మాన్ రాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం క్రమశిక్షణతో కొనసాగింది. పంచాయతీ ద్వారా అందుతున్న సేవలను ప్రజలకు వివరించడంతో పాటు, గ్రామ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.

**ఆకట్టుకున్న పోటీలు - బహుమతుల ప్రదానోత్సవం**

వేడుకల్లో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామ మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఆకర్షణీయమైన ముగ్గులతో ప్రాంగణాన్ని అలంకరించారు. పోటీల్లో విజేతలు. నరం అనిత, చల్లపల్లి సాయిశ్రీ, అనకాపల్లి కుమారి, పెంటపాటి గంగాభవాని, చల్లపల్లి మహాలక్ష్మి, వీరికి అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో వెంకటేశ్వర్లు, రంపచోడవరం నియోజకవర్గం బీసీ సెల్ ఉపాధ్యక్షులు రేలంగి రాంబాబు, సీనియర్ నాయకులు కొత్తపల్లి సత్యనారాయణ, జనసేన నాయకులు భద్రం, పంచాయతీ కార్యదర్శి సురేష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ సచివాలయ సిబ్బంది మరియు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆస్పరి మండలం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ శ్రీనివాస్ నాయక్



ఆస్పరి మండలం మెట్రో ఉదయం 20 26 ఏప్రిల్ 23 ఆస్పరి కొత్తగా వచ్చిన సీఐ సుమర్యాద పూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. TNSF ఆలూరు నియోజకవర్గం అధ్యక్షుడు తలారి సిద్ధప్ప , వార్డు నెంబర్ హనిమ్మెశ్లి సందర్భంగా మాట్లాడుతూ, ఆస్పరి మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు తీసుకునే చర్యలకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారంలో పోలీస్ శాఖతో సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. కొత్త సీఐ నాయకత్వంలో మండలంలో శాంతి భద్రతలు మరింత బలోపేతం అవుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

## పీఎంపీల సమస్యలను సీఎం దృష్టికి తీసుకుని వెళ్తా

- **మంత్రి వాసంశెట్టి సుభాష్**



మెట్రో ఉదయం రామచంద్రపురం
పల్లెల్లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రథమచికత్సలందించే పీఎంపీల సమస్యలను గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని వెళ్తానని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శుక్రవారం కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పిఎంపి అసోసియేషన్) కాజులూరు మండల యూనిట్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా వారిచే రామచంద్రపురం మంత్రి కార్యాలయంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పీఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవయవదానం పై అవగాహన కల్పిస్తున్న పోస్టర్స్ ను మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. మంత్రి సుభాష్ మాట్లాడుతూ గ్రామాల్లో పీఎంపీల సేవలు అభినందనీయమని అన్నారు. పీఎంపీల సమస్య సీఎం దృష్టిలో ఉందని, పీఎంపీల గుర్తింపు కొరకు సీఎం, డిప్యూటీ సీఎం లతో చర్చిస్తానని అన్నారు, రాష్ట్రమంతా అవయవదానం పై అవగాహన కల్పిస్తున్న పీఎంపీలను అభినందించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి తనిషా, కాజులూరు కరప మండలాల అధ్యక్షులు జేవీవీ సూర్యనారాయణ, కాకినాడ సిటీ అధ్యక్షులు సిహెచ్ ఏడుకొండలు, కార్యదర్శి కే శ్రీనివాసరావు, కాజా, కాజులూరు మండల కార్యదర్శి ఆర్ వినాయక కుమార్, కోశాధికారి పీఎల్ శ్రీనుబాబు లతో పాటు పిఎంపి సభ్యులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన ఆదర్శ కోశాధికారి ప్రవల్లిక



గోకవరం మెట్రో ఉదయం ఏప్రిల్ 24
గురువారం నన్నయ యూనివర్సిటీలో జరిగిన మౌఖిక పరీక్షల్లో ఆదర్శ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ కోశాధికారి ప్రవల్లికాకు డాక్టరేట్ అవార్డు పొందడం జరిగిందని సెక్రెటరీ నాగమణి తెలియజేశారు. నన్నయ యూనివర్సిటీ లో జరిగిన పీహెచ్. డి మౌఖిక పరీక్షలను ఏపీ కళాశాలల ఫీజు నియంత్రణ కమిషనర్ కార్యదర్శి బి సూర్యచంద్రరావు పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్లో ఎంపిక చేసిన జిల్లాల దృష్టి మహిళా సాధికారికతలో స్వయం సహకార బృందాల పాత్ర పై జరిపిన పరిశోధనలపై అడిగిన ప్రశ్నలకు సవివరంగా అద్భుతంగా ప్రదర్శించి మౌఖిక పరీక్షకు హాజరైన వారందరూ మంత్రముగ్ధులైనరు. డాక్టరేట్ పొందిన ప్రవల్లిక మాట్లాడుతూ నాకు దిశా నిర్దేశం చూపించిన మా గైడ్ స్వర్గీయ డాక్టర్ టేకి మరియు ప్రస్తుత గైడ్ డాక్టర్ ఉదయ్ భాస్కర్ ఎంతో సహకరించారని వారికి ధన్యవాదాలు తెలుపుతూ నా పురోగతికి ఎంతో సహకరించిన నా తల్లితండ్రులకు లైన్ కనకరాజు, డాక్టర్ నాగమణి లకు పాదాభివందనమని మరియు వెన్నంటే సహకరించిన నా భర్త సంతోష్ ప్రత్యేక ధన్యవాదములు అని, నా పీహెచ్డీ పుస్తకం తయారీలో సహకరించిన మా అక్క డాక్టర్ హారిక బావ ఇంజనీర్ సంతోష్ మరియు మా అత్త మావయ్య అయినా రాణి సత్యనారాయణ యొక్క సహకారం ధన్యవాదములు డాక్టర్ ప్రవల్లిక తెలియచేశారు. డాక్టర్ అవార్డు పొందిన డాక్టర్ ప్రవల్లికాకు ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ వైఫ్ ప్రిన్సిపాల్ సుజిని కోఆర్డినేటర్ శ్రీనివాస్, కామేష్, ప్రేమ్ కుమార్, డాక్టర్ కుందరాజు, డాక్టర్ పైడిరాజు, డాక్టర్ గణేష్, డాక్టర్ పవన్, డాక్టర్ నీతికా రెడ్డి, శిరీష, రత్న జ్యోతి. విజయ, అలేఖ్య, దుర్గ భవాని, దివ్య క్రాంతి ఆదర్శ హై స్కూల్ హెడ్మాస్టర్ సత్యనారాయణ, రామారావు, పట్నాయక్, జయ, మూర్తి, రవి, తదితర అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహిళా సంఘ సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి కలెక్టర్ కె.దినేష్ కుమార్





రంపచోడవరం, ఏప్రిల్ 24 :- (మెట్రో ఉదయం న్యూస్ ప్రతినిధి బాబా గౌడు)
పోలవరం జిల్లాలో మహిళా సంఘ సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా వెదురు ప్లాంటేషన్ వేసుకునే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందని పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో ఇండస్ట్రియల్ ఫౌండేషన్ బెంగుళూరు వారి ఆధ్వర్యంలో సేర్ఫ్ ద్వారా మహిళా సంఘాల సభ్యులకు వెదురు మొక్కల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ జిల్లా రెవిన్యూ అధికారితో,ఫారెస్ట్ అధికారులతో, ఎన్ఆర్ఈజీఎస్ అధికారులతో, వెలుగు సీసీలతో,డి ఆర్ డి ఎ పి డి తో,ఉపాధి పథకం పిడితో, జిల్లా ఉద్యానవన శాఖ అధికారితో, వెలుగు సీసీలతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ ఈ ప్రాంత గిరిజన మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ఇండస్ట్రీ ఫౌండేషన్. సేర్ఫు ఆధ్వర్యంలో జిల్లాస్థాయి వర్క్ షాప్ విధులు అభివృద్ధి చేసే విధంగా ఈ సమావేశం ఏర్పాటు చేయడం ఆయన తెలిపారు.పోలవరం జిల్లాలోని అన్ని మండలాల్లో వెదురు వెయ్యుటకు పదివేల మంది గిరిజన రైతులను గుర్తించాలని ఆయన అన్నారు. వివిధ రకాలైన రైతుల భూములలో 37 సెంట్లు 60 వెదురు మొక్కలు రైతులు వేసుకునే విధంగా వెదురు మొక్కలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. 12 మండలాల్లో గిరిజన రైతులకు సబ్సిడీపై వెదురు మొక్కలు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెదురు అభివృద్ధి చేయుటకు నేషనల్ బాంబో మిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. వెదురు ప్లాంటేషన్ వేసుకున్న రైతులు నాలుగు సంవత్సరాల తర్వాత 37వేల 411 రూపాయలు ముందుగా ఆదాయం రావడం జరుగుతుందని అదేవిధంగా 40 సంవత్సరాల పాటు పది సంవత్సరం ఆదాయం పెరుగుతుందని ఆయన అన్నారు. మారేడుమిల్లి, వై.రామవరం మండలాలు పైలెట్గా తీసుకొని ముందుగా 1017 మంది రైతులను బాంబో ప్లాంట్ వేసుకునుటకు గుర్తించడం జరిగిందని ఆయన అన్నారు. ప్రస్తుతము 300 ఎకరాలకు పైగా వెదురు ప్లాంటేషన్ వేయడం జరుగుతుందని ఆయన అన్నారు. నాలుగు సంవత్సరాల తర్వాత 70 వేల రూపాయల నుండి లక్ష రూపాయల వరకు రైతులకు ప్రతి సంవత్సరం ఆదాయం వస్తుందని ఆయన అన్నారు. బాంబో ప్రాసెసింగ్ యూనిట్ 46 లక్షల రూపాయల వ్యయంతో మారేడుమిల్లి మండలం దేవరపల్లి గ్రామంలో ప్రాసెసింగ్ మిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని. ఇందులో 30 మంది గిరిజన మహిళలకు ఉపాధి కలుగుతుందని ఆయన అన్నారు. వెదురికి మైదాన ప్రాంతంలో మంచి గిరాకీ ఉందని ఆయన అన్నారు. వెదురు అభివృద్ధి చేసి ఈ ప్రాంత మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా వెదురు ప్రాసెసింగ్ మిషన్లు ఏర్పాటుకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. వెలుగు సీసీలు 15 రోజుల్లో పదివేల మంది వెదురు నర్సరీలు ఏర్పాటు చేసుకునే రైతులను గుర్తించి యాక్షన్ ప్లాన్ తయారు చేసే సమర్పించాలని ఆయన అన్నారు. 45 రోజులలో వెదురు మొక్కలు తీసుకొని వచ్చి వెదురు రైతుల గ్రామాలలో వెదురు మొక్కలు అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. వెదురు ప్లాంటేషన్ వేసుకున్న రైతులు ముందుగా 1200 రూపాయలు చెల్లించిన యెడల ఉపాధి హామీ పథకం ద్వారా 37 వేల రూపాయలు రైతులకు లబ్ధి చేకూర్చడం జరుగుతుందని ఆయన అన్నారు. వెదురు మొక్కలు అభివృద్ధి చేయుటకు రైతులతో ఒక వర్క్ షాప్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. జిల్లాలోని వెదురు మొక్కలు వేసుకునే రైతులు జూన్ 15 నాటికి వెదురు మొక్కలు నాటుకునే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. వెదురు ప్లాంటేషన్ రైతులకు 2000 మంది చొప్పున ఒక సొసైటీని ఏర్పాటుచేసి వెదురు మార్కెటింగ్ చేసే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. అన్ని మండలాలకు సంబంధించిన ఎంపీడీవోలు వెదురు అభివృద్ధి చేసే విధంగా మీ మీ మండలాలలోని గ్రామాలలో వెలుతురు రైతులను ఎప్పటికప్పుడు పరివేక్షించాలని ఆయన అన్నారు. ఐఎఫ్ఆర్,సి ఎఫ్ ఆర్ భూములలో ఎంత విధులు ఉన్నది సర్వే చేసి నివేదికల సమర్పించాలని ఆయన అన్నారు.వెదురు అభివృద్ధికి జిల్లా ఫారెస్ట్ అధికారులతో సంప్రదించడం జరుగుతుందని ఆయన అన్నారు. దేవరపల్లిలోని వెదురు ప్రాసెసింగ్ యూనిట్కు కరెంట్ లేదని వెలుగు అధికారులు జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో సంప్రదించి కరెంటు ఏర్పాటుకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా పోలవరం జిల్లాలోని మహిళాలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా వి బి జి రాంజీ పథకం అనుసంధానంతో వెదురు అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి.అంబేద్కర్,డి ఆర్ డి ఏ పి డి డాక్టర్ దాసరి రత్నాకర్ రావు, జిల్లా డ్వామా పిడి శ్రీనివాస్ విశ్వనాథ్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి దేవదానం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్ రావు, ఇండస్ట్రీ ఫౌండేషన్ అధికారులు ప్రసంగి, కుసుమ కుమారి, అన్ని మండలాలకు సంబంధించిన ఎంపీడీవోలు, అన్ని మండలాలకు సంబంధించిన ఉపాధి హామీ పథకం ఏపీవోలు, అన్ని మండలాలకు సంబంధించిన వెలుగు ఏపీయంలుఅన్ని మండలాలకు సంబంధించిన వెలుగు సీసీలు, తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో జలధార - జలహారతి పనులకు వేగం

- 234 పనులతో భూగర్భ జలాల పెంపు లక్ష్యం
- 4,000 మంది ఉపాధి శ్రామికులతో ముమ్మర పనుల
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



గోకవరం మెట్రో ఉదయం ఏప్రిల్ 24
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో అమలు చేస్తున్న "జలధార, జలహారతి" పథకంలో భాగంగా భూగర్భ జలాల స్థాయిని పెంచే లక్ష్యంతో గోకవరం మండలంలోని 14 గ్రామాల్లో మొత్తం 234 పనులను గుర్తించినట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు.గురువారం ఈ కార్యక్రమంపై వివరాలు వెల్లడిస్తూ, జలవనరుల శాఖ ద్వారా 120 పనులు, ఎంఎన్ఆర్ఈజీఎస్ (ఉపాధి హామీ పథకం) ద్వారా 114 పనులు గుర్తించినట్లు పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో పరిశీలన అనంతరం 60 పనులకు పరిపాలనా అనుమతులు లభించాయని తెలిపారు. వీటిలో చెరువుల పూడికతీత, ఫీల్డ్ చానెల్స్, ఫీడర్ చానెల్స్ పనులు ఉన్నాయి. ఇప్పటికే 40 చెరువులు, 20 ఫీడర్ మరియు ఫీల్డ్ చానెల్ పనులకు అనుమతులు లభించగా, ప్రస్తుతం 25 చెరువులు, 5 కాలువల పనులు కొనసాగుతున్నాయి. మిగిలిన 54 పనులకు అంచనాలు సిద్ధం చేసి మంజూరుకు పంపే దశలో ఉన్నాయని తెలిపారు. అనుమతులు లభించిన వెంటనే అన్ని పనులను ఉపాధి శ్రామికులతో వేగంగా పూర్తి చేయనున్నట్లు చెప్పారు. జలధార. జలహారతి కింద అచ్యుతాపురం, వెదురుపాక, గుమ్మళ్లదొడ్డి, రంపయర్రంపాలెం, తిరుమలాయపాలెం, గంగంపాలెం, మల్లవరం, కామరాజుపేట, కొత్తపల్లి, గోకవరం, కృష్ణునిపాలెం, ఇటికాయలపల్లి, గాదెలపాలెం, తంటికొండ గ్రామాల్లో చెరువులు, ఫీడర్ చానెల్స్, కాలువల పనులు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా మల్లవరం గ్రామంలో పచ్చా రామచంద్రయ్య చెరువు, బొల్లెంపల్లి చెరువు, భూపాలరాజు చెరువు నుంచి కొత్త చెరువు వరకు ఫీడర్ చానెల్ వంటి పనులు పూర్తి చేయగా, ఇతర గ్రామాల్లో కూడా పనులు వేగంగా సాగుతున్నాయి. ప్రస్తుతం గోకవరం మండలంలోని 14 గ్రామపంచాయతీలలో సుమారు 4,000 మంది ఉపాధి శ్రామికులు ఈ పనుల్లో పాల్గొంటూ భూగర్భ జలాల పెంపుకు సహకరిస్తున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు.



# అంగరంగ వైభవంగా అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన పాలచర్ల నాగేంద్ర చౌదరి

- **వందలాదికారులతో వేలాది మందితో జగ్గంపేట నుండి అన్నవరం వరకు భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్లిన పాలచర్ల నాగేంద్ర చౌదరి**

కాకినాడ జిల్లా జగ్గంపేట, అన్నవరం ఏప్రిల్ 24: మెట్రో ఉదయం ప్రతినిధి
అన్నవరం దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి సభ్యులుగా జగ్గంపేట గ్రామానికి చెందిన పాలచర్ల నాగేంద్ర చౌదరి ప్రమాణస్వీకారం మహోత్సవానికి జగ్గంపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల టిడిపి జనసేన బిజెపి కుటమి నాయకులు ఉదయం 9 గంటలకు స్థానిక రావులమ్మ తల్లి ఆలయం వద్దకు చేరుకున్నారు. జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, పాలచర్ల నాగేంద్ర చౌదరి రావులమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడనుండి వందలాది కార్లతో మహిళా భక్తుల బస్సులతో బయలుదేరి అన్నవరం చేరుకున్నారు. అన్నవరం ఈవో నూతన ధర్మకర్తల మండలి సభ్యులందరితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, పిఠాపురం టిడిపి ఇన్చార్జి ఎస్వీఎస్ వర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ అన్నవరం దేవస్థానం నూతన ధర్మకర్త లందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నవరం దేవస్థానం చాలా విశిష్టత కలిగిన దేవస్థానం అని ఈ దేవస్థానం ఏర్పడిన విధానం పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని ఆలయ పవిత్రతను కాపాడుతూ వచ్చిన భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఎక్కడ ఆలయ పవిత్రతకు భంగం కలిగిన ఉపేక్షించనని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. అన్నవరం గిరిప్రదక్షిణ ఎంతో వైభవంగా నిర్వహించడం జరుగుతుందని మీ అందరి ఆధ్వర్యంలో మరింత ఘనంగా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, కోర్పు లచ్చయ్య దొర, ఎస్వీఎస్ అప్పలరాజు, కందుల చిట్టిబాబు,జీనుమణి బాబు, కొత్త కొండబాబు, పిల్లా చంటిబాబు, దాసరి తమ్మన్న దొర, పాంద్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, తదితరులు పాల్గొన్నారు.





## బిల్‌గేట్స్, ముకేష్ అంబానీల కంటే రిచ్.. 100 బిలియన్ డాలర్ల క్లబ్బులో మళ్లీ చేరిన గౌతమ్ అదానీ



ఏప్రిల్ 24: మెట్రో ఉదయం
ప్రముఖ వ్యాపారవేత్త, అదానీ సంస్థల అధినేత గౌతమ్ అదానీ మళ్లీ 100 బిలియన్ డాలర్ల క్లబ్బులో చేరారు. ఒక పక్క మార్కెట్‌లో అస్థిర పరిస్థితులు నెలకొన్నప్పటికీ.. అదానీ సంపద మాత్రం పెరుగుతుండటం విశేషం. ప్రపంచ సంపన్నుల జాబితాలో నిత్యం ఉండే అదానీ.. ఇప్పుడు వారిలో 100 బిలియన్ డాలర్ల క్లబ్బులో చేరారు. బ్లూమ్‌బర్గ్ సంస్థ విడుదల చేసిన బిలియనీర్స్ ఇండెక్స్‌లో గౌతమ్ అదానీ 106 బిలియన్ డాలర్ల సంపదతో ప్రపంచంలోనే 17వ స్థానంలో కొనసాగుతున్నారు. ఒక్క రోజులోనే ఆయన సంపద 7.16 బిలియన్లు పెరిగినట్లు బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ సంస్థ నివేదిక తెలిపింది. ఈ ఒక్క ఏడాదిలోనే గౌతమ్ అదానీ సంపద భారీగా పెరిగింది. 2026లో ఇప్పటివరకు ఆయన సంపద 21.4 బిలియన్ డాలర్లు పెరిగింది. ఈ నివేదికతో అదానీ.. ఇప్పుడు బిల్‌గేట్స్‌ను కూడా దాటేశాడు. బిల్‌గేట్స్ సంపద 104 బిలియన్ డాలర్లుగా ఉంది. భారతీయ సంపన్నుడు ముకేష్ అంబానీ కూడా అదానీ వెనుకే ఉన్నాడు. అంబానీ 90.2 బిలియన్ డాలర్ల సంపదతో ప్రపంచ సంపన్నుల్లో 20వ స్థానంలో ఉన్నారు. అదానీతో పోలిస్తే మూడు స్థానాలు వెనుకబడి పోయాడు. ఎప్పట్లాగే ప్రపంచ కుబేరుల్లో ఎక్స్, టెస్లా, స్పేస్ ఎక్స్ సంస్థల అధినేత ఎలాన్ మస్క్ మొదటి స్థానంలో ఉన్నారు. అమెరికాకు చెందిన ఆయన సంపద 645 బిలియన్ డాలర్లుగా ఉంది. ఆ తర్వాత 289 బిలియన్ డాలర్లతో ల్యారీ పేజ్ రెండో స్థానంలో, 274 బిలియన్ డాలర్లతో జెఫ్ బెజోస్ మూడో స్థానంలో ఉన్నారు. ఇక.. ప్రస్తుతం స్టాక్ మార్కెట్లో తీవ్ర ఒడుదొడుకులు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఇరాన్ యుద్ధం, చమురు ధరలు వంటి కారణాలతో స్టాక్ మార్కెట్లు అనిశ్చితిలో ఉన్నప్పటికీ.. ఇన్వెస్టర్ల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గౌతమ్ అదానీ తన సంపదను పెంచుకుంటున్నాడని విశ్లేషకులు అంటున్నారు.

## యనమల రామకృష్ణుడిని పరామర్శించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

కాకినాడ జిల్లా జగ్గంపేట, తుని, ఏప్రిల్ 24: మెట్రో ఉదయం ప్రతినిధి
తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో, మాజీ మంత్రివర్యులు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు యనమల రామకృష్ణుడు ఇటీవలే సభ్యులుగుండె సంబంధిత సమస్యతో యనమల రామకృష్ణుడు అస్వస్థతకు గురయ్యారు. హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యులు యాంజియోగ్రామ్ చేసి స్టెంట్ వేశారు. తేటగుంట ఆయన క్యాంప్ ఆఫీస్ లో యనమల విశ్రాంతి తీసుకుంటున్నారు. శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్, అమలాపురం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు, టిడిపి రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, కాకినాడ మాజీ మేయర్ సుంకర పావని తిరుమల కుమార్, రాష్ట్ర కాపు జేసి నాయకులు ఆకుల రామకృష్ణ తదితరులు ఆయనను పరామర్శించి ఆరోగ్య విషయాలు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ యనమల రామకృష్ణుడు త్వరగా కోలుకుని ప్రజలకు సేవ చేస్తారని "పార్టీకి సీనియర్ నేతగా యనమల సేవలు కీలకం, త్వరగా కోలుకుని ప్రజా క్షేత్రంలో యాక్టివ్ అవ్వాలి" అని ఆకాంక్షించారు. ఆయన వెంట జగ్గంపేట నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు అనుకుల శ్రీకాంత్ పాల్గొన్నారు.



# ప్రజాప్రతినిధులకు జీతాలు ఎందుకు ?

హైదరాబాద్,ఏప్రిల్24 ఉద్యోగుల బకాయిలు ఆరువేల కోట్లకు పైగా చెల్లించాల్సి ఉందని కేబినేట్ భేటీలో చర్చకు వచ్చింది. గత పదేళ్ల కెసిఆర్ పాలనలో, ఇప్పుడు రెండు న్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో ఇవి అలాగే ఉండిపోయాయి. ఇంకా పెరిగి పోతున్నాయి. అయినా చీమకుట్టినట్లుగా లేదు. ఉచిత పథకాలకు, దుబారా ఖర్చులకు వెనకాడని ప్రభుత్వం ఉద్యోగుల విషయంలో మాత్రం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోంది. మంత్రులు, ఎమ్మెల్యలే జీతాల్లో 50శాత ఇప్పుడు వీరికి చెల్లిస్తామని, వందరోజుల్లోగా బకాయిలు పూర్తిగాచెల్లిస్తామని మంత్రులు చెప్పు కొచ్చారు. అసలు మంత్రులు, ఎమ్మెల్యేలకు జీతాలు ఎందుకు? లక్షల్లో వారికి ఎందుకు చెల్లించాలి. ఎందుకు వారికి పెన్షన్లు చెల్లించాలన్నది ఆలోచించాలి. మందు వారి జీతాలను మొత్తంగానే ఆపేయాలి. పెన్షన్లను రద్దు చేయాలి. ప్రజాప్రతినిధులకు లక్షల్లో జీతాలు ఎందుకు? పేరున్న, డబ్బున్న వారు కూడా ఇప్పటికీ పెన్షన్లు పొందుతుననారు. ఎన్నికల సమయంలో ఉచితానుచితాలు మరచి ఎప్పటి కప్పుడు ఆకర్షణీయ పథకాలను గుప్పిస్తున్నారు. అధికారంలో లేన్నప్పుడు ఉచితాల గురించి విమర్శించినవారే, తీరా అధికారంలోకివస్తే అదే ఓటర్లను ఆకట్టుకునేందుకు ఉచిత పథకాలను ఏకరువు పెడుతున్నారు. ఎన్నికల్లో విపరీతంగా డబ్బులు పంచి పెడుతున్నారు. అభివృద్ధిని పక్కనపెట్టి ఎన్నికల్లో ప్రయోజనం పొందడాని కన్నట్లు ఉచితాల మీద ఉచితాలు ప్రకటిస్తున్నారు. వీటివలన పేదలకు చెప్పుకోదగిన శాశ్వత ప్రయోజనం దక్కదు సరికదా, అత్యవసరంగా లాభపడేది పార్టీలు మాత్రమే. ప్రభుత్వాలు ఆర్థికంగా దివాలా కొడుతున్నాయి. జీతాలు ఇవ్వాలంటే మళ్ళీ అప్పులకు దేబిరించాల్సి వస్తోంది. ఉచిత పథకాలతో ప్రజలు సోమరులుగా మారి, పనిచేయడానికి ముందుకు రారని సుప్రీంకోర్టు చేసిన హెచ్చరికను ఎవరూ పట్టించు కున్నట్లు లేదు. అత్యున్నత ధర్మాసనం వ్యాఖ్యలను కూడా సీరియస్‌గా తీసుకోవడం లేదు. ప్రజల బతుకులు బాగుపడే శాశ్వత ఆలోచన చేయడమే ప్రభుత్వ కర్తవ్యం కావాలి. ప్రస్తుత పరిస్థితులలో ఓటు కొనుక్కోకూడదు. ఓటు అమ్ముకోకూడదు అని చెబితే వినే వారెవరూ లేరు. దీనికితోడు ఉచిత పథకాలు రాష్ట్రాల, దేశ ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేస్తున్నా.. అధికారంలో ఉన్నవారు పట్టించుకోవడం లేదు. రాష్ట్రాలు ఆర్థికంగా దివాళా తీస్తున్నా, జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉన్నా పట్టించుకోవడం లేదు. తెలంగాణలో ఇప్పుడు జీతాలు కూడా అప్పులు చేసి ఇవ్వాల్సి వస్తోంది.అధికారంలో ఉండగా తెలంగాణను అప్పుల్లో ముంచిన బిఆర్ఎస్ ఇప్పుడు విపక్షంలో ఉంటూ..మరిన్ని ఉచితపథకాల గురించి డిమాండ్ చేస్తున్నారు. తులం బంగారం ఇచ్చారా.. రైతుబంధు వేశారా..పెన్షన్లు నాలుగు వేలు ఇచ్చారా అంటూ నిలదీస్తున్నారు. గురుకులాలు అధ్వానంగా మారడానికి కాంగ్రెస్ కారణమన్నారు. నిజానికి గురుకులాలను లేదా హాస్టళ్లను ఒక్క గొడుగు కిందకు తీసుకుని రావాల్సి ఉంది. విద్య, వైద్యాలకు ఖర్చు చేయకుండా ఉచిత పథకాలకు చేస్తున్న ఖర్చులను వెంటనే ఆపకపోతే జీతాలు ఇవ్వలేరని తేలుతుంది. పెన్షనర్ల బకాయిలు చెల్లించడం లేదు. ఆర్టీసీ సమ్మెకు డబ్బులే కారణం. డబ్బులు ఇవ్వలేక, వారికి చెల్లింపులు చేయలేక,మహాలక్ష్మి పథకంతో దివాళా తీయిస్తూ, ఇవాళ ఆర్టీసీ సమ్మెలో ఓ కార్మికుడిని బలి తీసుకు న్నారు. శంకర్ గౌడ్ మృతి నిజానికి తీవ్ర విషాదం. తెలంగాణ ఉద్యమంలో కూడా ఇలాగే ఆత్మహత్య ల కు కాంగ్రెస్ కారణమయ్యింది. ముందుగా ఆర్టీసీ సమస్యను తేల్చాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఎపిలో జగన్ కూడా ఇదే తరహాలో బటన్ నొక్కుడు పథకాలతో దివాళా తీయించారు. చంద్రబాబు కూడా చేతిక ఎముక లేదన్నట్లుగా పథకాలను అందిస్తున్నారు. ఈ పథకాలు కొంపముంచుతున్నా ,రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ఉచితాల పంపిణీలపై రాజకీయ నాయకులకు కనువిప్పు కావాలి. ప్రభుత్వం ద్వారా అన్నీ ఉచితంగా పొందాలనే మనస్తత్వం కారణంగా దేశంలో అభివృద్ధి కుంటుపడిపోతోంది. ఉచిత పథకాలకి ఖజానా ఖాళీ అయిపోతోంది. దానిని నింపడానికి మళ్ళీ అప్పులు. ఈ పద్దతి ఏ ప్రభుత్వానికీ మంచింది కాదు. లక్షల కోట్లు అప్పులు తెచ్చి, వడ్డీలు కట్టలేక, ఉద్యోగుల జీతాలు కూడా భారమై ప్రభుత్వాలు నవ్వుల పాలవుతున్నాయి. జీతాలు కూడా చెల్లించ లేనప్పుడు మళ్లీ జనం నుంచే వసూలు చేయాలి. ఉచితాల పంపిణీ వలన జనంలో పేదరికం తగ్గిపోయిందని చెప్పడం అలవాటు చేసుకున్నారు. ముఖ్యంగా అధికారంలోకి రావడానికి అనేక విధాలుగా ఉచిత పథకాలపై హామీలు గుప్పిస్తూ, తీరా అధికారంలోకి వచ్చాక చేతులెత్తేయడం పరిపాటిగా మారింది. దీనిపై సుప్రీం ధర్మాసనం గట్టిగానే హెచ్చరించినా పట్టింపు లేదు. ఉచిత రేషన్, ఉచిత గ్యాస్, ఉచిత ఇల్లు, ఉచిత బియ్యం, ఉచితంగా పెన్షన్ వంటివన్నీ ఖజానాను దివాళా తీయిస్తున్నాయి. ఎన్నికల సంఘం కూడా దీనిపై దృష్టి సారించాలి. సంక్షేమం అవసరమే కానీ మోతాదు మించకుండా చూసుకోవడం మంచి పద్ధతి. ఉచితాలను అమలు చేస్తే ఎక్స్ ప్రెస్ వేలు, విమానాశ్రయాలు, రక్షణ కారిడార్లను నిర్మించుకోలేం. విద్య, వైద్యం అందించలేం. ఉచితాల విషయమై రాజ్యాంగపరంగా నిషేధాలు విధించడం అవసరమేమో ఆలోచించాలి. భారతదేశ ఆర్థిక పరిస్థితిని ఆందోళనకర స్థాయికి తీసుకెళ్తాయని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. తెలంగాణ, ఎపిల అభివృద్ధికి ఉచిత పథకాలే అడ్డంకిగా మారాయి. తక్షణం వాటిని నివారించడంతో పాటు. ఈ బాధ్యతను కేంద్రప్రభుత్వమే తీసుకోవాలి. జీతాల చెల్లింపు లాంటి రోజువారీ కార్యక్రమాలను ఆపరాదు. అందుకోసం ముందుగా ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపిల జీతభత్యాలను నిలిపివేసే పథకంతో ప్రారంభిస్తే మంచిది.

# ఆకర్శణలేని ట్రంప్ గోల్డ్ కార్డు పథకం

**నాలుగు నెలల్లో ఒక్కటి మాత్రమే జారీ**

**అమెరికా వాణిజ్య శాఖ మంత్రి హోవార్డ్ లుట్నిక్**




వాషింగ్టన్,ఏప్రిల్24 అమెరికాలో శాశ్వత నివాసం కోరుకునే విదేశీయుల కోసం గతేడాది డిసెంబర్‌లో ట్రంప్ ప్రభుత్వం గోల్డ్ కార్డు స్కీమ్‌ను ప్రారంభించింది. కొత్త స్కీమ్ అమల్లోకి వచ్చి నాలుగు నెలలు కావొస్తున్నా ఇప్పటివరకూ కేవలం ఒక్కరికే గోల్డ్ కార్డు దక్కింది. ఈ విషయాన్ని అమెరికా వాణిజ్య శాఖ మంత్రి హోవార్డ్ లుట్నిక్ పేర్కొన్నారు. అమెరికా కాంగ్రెస్ (చట్టసభలు) కమిటీకి ఈ వివరాలను గురువారం ఆయన వెల్లడించారు. గోల్డ్ కార్డు కావాలనుకునే విదేశీయులు 1 మిలియన్ డాలర్లు ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. ప్రాసెసింగ్ ఫీజు అదనం. అయితే, ఈ స్కీమ్‌కు డిమాండ్ అద్భుతంగా ఉందని మొదట్లో లుట్నిక్ చెప్పుకొచ్చారు. ఏకంగా 1.3 బిలియన్ డాలర్ల విలువైన వాటిని జారీ చేశామని అప్పట్లో

అన్నారు. ఇందుకు భిన్నంగా ఆయన కేవలం ఒక్క గోల్డ్ కార్డును మాత్రమే జారీ చేశామని తాజాగా పేర్కొనడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, వందల సంఖ్యలో గోల్డ్ కార్డు దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని లుట్నిక్ కాంగ్రెస్ కమిటీకి చెప్పారు. వీసా కోసం జనాలు క్యూకట్టారని కూడా లుట్నిక్ అన్నారు. అధికారులు ఈ మధ్యనే పూర్తి స్థాయి వ్యవస్థను ఏర్పాటు చేశారని, ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారని కూడా చెప్పారు. ట్రంప్ ప్రభుత్వం ఈ పథకాన్ని అట్టహాసంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ పథకం కింద ఎంపికైన వారికి కేవలం ఐదేళ్లల్లోనే పౌరసత్వానికి దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం లభిస్తుంది.

# అత్యాచారం, హత్యాచారం కేసు

**రాహుల్ మీనాకు నాలుగు రోజుల పోలీస్ కస్టడీ**

న్యూఢిల్లీ,ఏప్రిల్24 రాజస్థాన్, ఢిల్లీ రాష్ట్రాల్లో అత్యాచారం, హత్యాచారం కేసుల్లో అరెస్టు చేసిన నిందితుడు రాహుల్ మీనాకు నాలుగు రోజుల పాటు పోలీస్ కస్టడీ విధించింది న్యాయస్థానం. ఇద్దరిపై అత్యాచారం చేసి అందులో ఒకరిని హత్య చేసిన కేసుల్లో అతన్ని పోలీసులు గురువారం నాడు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అతని స్టేట్మెంట్‌ను రికార్డు చేశారు. ఆ సమయంలో పోలీసులకు చుక్కలు చూపించాడు నిందితుడు రాహుల్. విచారణ సమయంలో నిందితుడు తన స్టేట్మెంట్‌ను పలుమార్లు మార్చి చెప్పినట్లు కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు తెలిపారు. అనంతరం నాలుగు రోజుల కస్టడీ కోరుతూ ఢిల్లీ పోలీసులు నిందితుడిని కోర్టులో ప్రవేశపెట్టారు. విచారణ సందర్భంగా 'నా వల్ల నేరం జరిగింది.. తప్పు జరిగిపోయింది' అంటూ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ దీపికా థాకరన్ ఎదుట రాహుల్ మీనా నేరం ఒప్పుకున్నాడు. విచారణ అనంతరం నిందితుడిని నాలుగు రోజుల పాటు పోలీస్ కస్టడీకి న్యాయస్థానం అప్పగించింది. రాజస్థాన్‌లోని అల్వార్‌లో మంగళవారం రాత్రి తన స్నేహితుడి భార్యపై నిందితుడు రాహుల్ మీనా అత్యాచారం చేశాడు. ఆమె భర్త ఇంట్లో లేని సమయంలో లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆ తర్వాత ఓ వ్యాన్‌ను రూ.6 వేల కిరాయికి మాట్లాడుకుని ఢిల్లీకి బయలుదేరాడు. అక్కడికి చేరిన తర్వాత నగదు చెల్లించకుండానే పారిపోయాడు. గతంలో కైలాష్ హిల్స్ ప్రాంతంలో తాను పని చేసిన ఇంటి వద్దకు చేరుకున్నాడు. యజమాని, అతని భార్య జిమ్‌కి వెళ్లడంతో ఉదయం 6:30 గంటలకు ఇంట్లోకి ప్రవేశించాడు. ఒంటరిగా ఉన్న యజమాని కుమార్తెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. మొబైల్ ఛార్జర్ వైర్‌తో ఆమె గొంతు నులిమి హత్య చేశాడు. అనంతరం విలువైన వస్తువులు దోచుకుని పరారయ్యాడు. సీసీటీవీ దృశ్యాల ఆధారంగా నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. గతంలో అక్కడ పని చేసిన సమయంలో నగదు విషయంలో అవకతవకలకు పాల్పడడంతో అతన్ని పని నుంచి తీసేశారు యజమాని. దాన్ని మనసులో పెట్టుకుని ఈ దారుణానికి ఒడికట్టాడు. రెండు రోజుల వ్యవధిలో ఇద్దరిపై అత్యాచారం చేసి అందులో ఒకరిని హత్య చేయడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. పోలీసుల కస్టడీలో నిందితుడు ఇంకా ఎలాంటి విషయాలు వెల్లడిస్తాడో వేచి చూడాల్సిందే.

# ముత్తోజిపేటలో తీవ్ర ఉద్రిక్తత

**శంకర్ గౌడ్ మృతదేహాన్ని డిపోకు తీసుకెళ్లకుండా అడ్డంకులు**

**పోలీసుల తీరుపై మండిపడ్డ ఆర్టీసీ కార్మికులు**

**డిపోకు తీసుకెళితే నష్టమేంటని బండి సంజయ్ ప్రశ్న**

వరంగల్,ఏప్రిల్24 వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ముత్తోజిపేటలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఆత్మహత్య చేసుకున్న ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతదేహాన్ని డిపో వరకు తీసుకెళ్లేందుకు కార్మికులు యత్నించారు. నర్సంపేట డిపో వద్ద మృతదేహానికి నివాళులర్పిస్తామని చెప్పారు. అందుకు పోలీసులు అంగీకరించలేదు. మృతదేహాన్ని తీసుకెళ్లకుండా అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, కార్మికులకు మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకున్నాయి. ప్రభుత్వానికి, పోలీసులకు వ్యతిరేకంగా కార్మికులు నినాదాలు చేశారు. శంకర్‌గౌడ్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో శంకర్ గౌడ్ మృతదేహాన్ని నర్సంపేట డిపోనకు తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి యత్నించారు. దీంతో పోలీసులను వారిని అడ్డుకుని అరెస్టు చేశారు. వారిని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్తుండగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ సహా బీఆర్ఎస్ నాయకులు, కార్మికులు అడ్డుకుని వాగ్వాదానికి దిగారు. దీంతో అక్కడ ఉద్రిక్తత కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. నర్సంపేట డిపోకు తీసుకెళ్లకుంటే శంకర్ గౌడ్ ఆత్మ శాంతించదని అన్నారు. నర్సంపేట ఆర్టీసీ డిపోకి శంకర్‌గౌడ్ మృతదేహాన్ని తరలించేదాకా కదిలేది లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. శంకర్‌గౌడ్ మృతదేహాన్ని నర్సంపేట డిపోకు తీసుకెళితే అభ్యంతరం ఏంటని పోలీసులను ప్రశ్నించారు. పోలీసులు అనవసరంగా అడ్డుకుని ఎందుకు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని మండిపడ్డారు. శంకర్ గౌడ్ కుటుంబ సభ్యుల విజ్ఞప్తి మేరకు ఆర్టీసీ డిపోకు తరలించాలని పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికులు ఆయనను కడసారిగా చూసి నివాళి అర్పిస్తే నష్టమేంటన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్‌కి వరంగల్ పోలీస్ కమిషనర్ ఫోన్ చేసి మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాలను వివరించారు. అయితే శంకర్‌గౌడ్ కుటుంబ సభ్యులు, ఆర్టీసీ కార్మికుల విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకోవాలన్న కేంద్ర మంత్రి సూచించారు. 22 ఏళ్లపాటు నర్సంపేట ఆర్టీసీ డిపోలో శంకర్‌గౌడ్ సేవలందించారని, అక్కడికి తీసుకెళితేనే ఆయన ఆత్మకు శాంతి చేకూరుతుందని ఆర్టీసీ కార్మికులు, కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

# పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో విజయం బీజేపీదే


- మొదటిదశలో 110కి పైగా సీట్లు గెలుస్తాం
- కేంద్రహోంమంత్రి అమిత్ షా ధీమా



కోల్‌కతా,ఏప్రిల్24 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం బీజేపీదే అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మొదటి దశ ఎన్నికల్లో 152 స్థానాలకు గాను బీజేపీ 110కి పైగా సీట్లు కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ పర్యటనలో ఉన్న ఆయన కోల్‌కతాలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో బీజేపీ విజయం తథ్యమన్నారు. రెండో దశలోనూ తామే ఎక్కువ సీట్లు నెగ్గుతామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది బీజేపీనే అంటూ ప్రకటించారు. మమత బెనర్జీ, టీఎంసీ ప్రభుత్వానికి ఘోర పరాజయం తప్పదని హోంమంత్రి అమిత్ షా జోస్యం చెప్పారు. అందుకు మొదటి దశలో 92.88 శాతం ఓటింగ్ నమోదు కావడమే నిదర్శనమన్నారు. బెంగాల్ ఓటర్లు అభివృద్ధిని ఎంచుకున్నారని తొలి దశ ఎన్నికలతో స్పష్టమైందని చెప్పుకొచ్చారు. బెంగాల్‌లో మార్పు కోసం ప్రజలు ఉత్సాహంగా ఓట్లు వేశారన్నారు. మహిళల రక్షణ బీజేపీ మొదటి ప్రాధాన్యత అని పేర్కొన్నారు. అవినీతిపరులకు శిక్ష తప్పదని హెచ్చరించారు. బెంగాల్‌లో బీజేపీ, పార్టీ అభ్యర్థులు తమ అంచనాలకు తగినట్లుగా పని చేశారని కితాబిచ్చారు. మరోవైపు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా పోలింగ్ ప్రక్రియను నిర్వహించారంటూ ఎన్నికల సంఘం, స్థానిక పోలీసులు, భద్రతా దళాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. చాలా కాలం తర్వాత ఒక్కరి ప్రాణం కూడా పోకుండా జరిగిన బెంగాల్ ఎన్నికలు ఇవేనని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. కాగా, ఈనెల 23న పశ్చిమ బెంగాల్, తమిళనాడు అసెంబ్లీలకు ఎన్నికలు జరిగాయి. తమిళనాడులో 234 స్థానాలకు ఒకేసారి పోలింగ్ జరగ్గా.. పశ్చిమ బెంగాల్‌లో మాత్రం తొలి దశలో 152 స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. మిగిలిన 142 స్థానాలకు ఏప్రిల్ 29న పోలింగ్ జరగనుంది. మే 4న ఫలితాలు వెల్లడిస్తారు.

# కేరళను ఠారెత్తిస్తున్న ఎండలు

- గతంలో ఎప్పలూ లేనంతగా ఉష్ణోగ్రతలు
- స్వీయ నిర్బంధంతో ఇంట్లోనే ఉండాన్న సిఎం



తిరువనంతపురం,ఏప్రిల్24 కేరళలో గత రెండు రోజులుగా ఎండలు మండిపోతున్నాయి. ఆ రాష్ట్రంలో అధిక తేమతో కూడిన తీవ్రమైన వేడి కనీసం ఏప్రిల్ 27 వరకు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ డైరెక్టర్ నీతా కె. గోపాల్ వెల్లడించారు. వడదెబ్బకు ఇప్పటికే ఆ రాష్ట్రంలో ఒకరిద్దరు మరణించారు. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ కోవిడ్-19 తరహాలో ఇప్పుడు సెల్ఫ్ లాక్ డౌన్ అంటే స్వీయ నిర్బంధం పాటించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తీవ్రమైన ఎండ తగిలే సమయాల్లో నేరుగా సూర్యరశ్మికి గురికాకుండా ఉండేందుకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల మధ్య అనవసర ప్రయాణాలు, బహిరంగ ప్రదేశాలలో పనులు మానుకోవాలని ఆయన సలహా ఇచ్చారు. అలాగే ఈ సమయంలో బహిరంగ ప్రదేశాల్లో సమావేశాలు, క్రీడా కార్యక్రమాలు నిషేధించ నున్నట్లు వెల్లడించారు. వడగాలుల హెచ్చరికల దృష్ట్యా, పాలక్కాడ్, కొల్లాం, త్రిస్సూర్ జిల్లాల్లో పండుగల సమయంలో పగటిపూట జరిగే ఏనుగుల ఊరేగింపులు, బాణాసంచా ప్రదర్శనలను నివారించాలని లేదా వాయిదా వేయాలని ఆయన ఆదేశించారు. అలాగే ప్రయాణి కులకు, ప్రజలకు తాగునీటిని అందించడానికి నీటి ట్యాంకులను, నీడ ఉన్న విశ్రాంతి ప్రదేశాలను ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థలు, కుటుంబశ్రీ విభాగాలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారులకు ఆయన విజ్ఞప్తి చేశారు. అలసట లేదా వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే, వెంటనే వైద్య సహాయం తీసుకోవాలని ఆయన సూచించారు. ఎండదెబ్బకు ఎవరైనా ఇబ్బంది పడుతున్నట్లు కనిపిస్తే వెంటనే వారిని నీడ ఉన్న ప్రదేశానికి తరలించి వైద్య సహాయం అందించాలని విజయన్ కోరారు..

# శంకర్ గౌడ్ ఆత్మహత్య బాధాకరం

ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్య

కరీంనగర్,ఏప్రిల్24 ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్య బాధాకరమని కేంద్ర మంత్రి బండి సంజయ్‌అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... 'ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే కార్మికుడి ఆత్మహత్య.. ఇది ప్రభుత్వ హత్య' అంటూ వ్యాఖ్యానించారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం బెదిరిస్తోందని ఆరోపించారు. ఇంత పెద్ద సమ్మె జరిగితే.. ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ మండిపడ్డారు. గతంలో బీఆర్ఎస్ సర్కార్ చేసిన తప్పే.. కాంగ్రెస్ చేస్తోందని విమర్శించారు. గత ప్రభుత్వంలో కూడా ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ మేనిఫెస్టో 28వ పేజీలో ఆర్టీసీని విలీనం చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. రెండు పీఆర్సీలు చెల్లిస్తామని హామీ ఇచ్చారంటూ కాంగ్రెస్ మేనిఫెస్టోను కేంద్ర మంత్రి చదివి వినిపించారు. ఆర్టీసీ సమస్యలపై బీజేపీ పోరాడితే.. ఓటు కాంగ్రెస్‌కు వేశారని అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేల జీతాల్లో కోత విధిస్తే ఎంత వస్తుంది. ఆ డబ్బులు బఠానీలు కొనుక్కోవడానికి కూడా సరిపోవు. ఢిల్లీకి పైసల మూటలు పంపడం ఆపితే కార్మికులకు డబ్బులు ఇవ్వొచ్చు' అంటూ సర్కార్‌కు కేంద్ర మంత్రి హితవుపలికారు. ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు తెలంగాణ నుంచే డబ్బులు వెళ్తున్నాయని ఆరోపించారు. మేనిఫెస్టోను ప్రధాని మోదీని అడిగి తయారు చేశారా అంటూ కాంగ్రెస్‌పై బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి కలకలం

- ఇది ఆత్మహత్య కాదు.. ప్రభుత్వ హత్య అంటూ కార్మికుల ఆగ్రహం....
- కరకగూడెం మండలంలో ఆర్టీసీ కార్మికుల నిరసనలు...
- హామీలు అమలు చేయలేదని ప్రభుత్వంపై విమర్శలు...
- 28 నెలలుగా చర్చల పేరుతో కాలయాపన ఆరోపణ...
- శంకర్ గౌడ్ కుటుంబానికి న్యాయం చేయాలన్న డిమాండ్..
- ఆవేశపూరిత నిర్ణయాలకు దూరంగా ఉండాలన్న నేతల సూచనలు

మెట్రో ఉదయం న్యూస్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం టిడిపి పినపాక నియోజకవర్గ నాయకుడు చందా మధు. ఖండిస్తూ. ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటనపై ఆర్టీసీ కార్మికులు మరియు పలు రాజకీయ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది సాధారణ ఆత్మహత్య కాదని, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జరిగిన మరణమని కార్మిక సంఘాలు తీవ్రంగా విమర్శిస్తున్నాయి. ఉద్యోగ భద్రత, వేతన సమస్యలు, పెండింగ్ డిమాండ్ల పరిష్కారం కాకపోవడం వంటి అంశాలు కార్మికులను తీవ్ర మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నాయని చెబుతున్నారు. గత ప్రభుత్వ కాలంలో కూడా ఆర్టీసీ కార్మికులు సుమారు 50 రోజుల పాటు సమ్మె చేపట్టిన విషయం గుర్తుచేస్తున్నారు. ఆ సమయంలో 15 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కార్మికుల్లో ఇంకా బాధను మిగిల్చాయని పేర్కొంటున్నారు. ప్రభుత్వం మారినా కార్మికుల పరిస్థితుల్లో మార్పు లేకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, రెండు పీఆర్సీలు అమలు చేస్తామని చెప్పినా, 28 నెలలు గడిచినా ఎటువంటి స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. శంకర్ గౌడ్ మృతి నేపథ్యంలో ఆర్టీసీ కార్మికులు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికులతో చర్చలు జరిపి, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అలాగే మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం, ఒక కుటుంబ సభ్యునికి ఉద్యోగం కల్పించాలని కోరుతున్నారు. టిడిపి పినపాక నియోజకవర్గ నాయకుడు చందా మధు మాట్లాడుతూ, కార్మికులు ఆవేశపూరిత నిర్ణయాలకు దూరంగా ఉండాలని సూచించారు. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని, తమ కుటుంబ సభ్యుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సహనంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు....

# చిట్యాలలో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు



చిట్యాల మెట్రో ఉదయం న్యూస్

చిట్యాల మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ పరిధిలో పంచాయతీ రాజ్ దినోత్సవం పురస్కరించుకుని సర్పంచ్ తౌటం లక్ష్మి అంతయ్య అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో ఒక వినూత్నమైన రీతిలో స్టీల్ బ్యాంకు ఏర్పాటుకు తీర్మానం చేయడం జరిగింది గ్రామ పంచాయతీ పరిధిలో నిత్యం శుభ మరియు అశుభ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇట్టి ఫంక్షన్స్ లో డిస్పొసాబుల్ ప్లేట్స్ మరియు ప్లాస్టిక్ వాటర్ గ్లాస్సెస్ వాడడం జరుగుతుంది. దీని ద్వారా పేపర్ ప్లేట్స్ మీద వాడే మైక్రో ప్లాస్టిక్ కవర్ ద్వారా ప్రజలకు క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఇటీవల శాస్త్రజ్ఞులు గుర్తించారు. కావున వీటికి బదులు స్టీల్ ప్లేట్స్ మరియు స్టీల్ వాటర్ గ్లాస్ వాడడం ద్వారా క్యాన్సర్ మహమ్మారిని నివారిస్తూ పర్యావరణాన్ని రక్షించడంలో కీలక పాత్ర వహిస్తూ,మిగితా గ్రామాలకు కూడా ఆదర్శంగా నిలుస్తామని ఆలోచన చేసి తీర్మానం చేయడం జరిగింది. ఇట్టి స్టీల్ బ్యాంకు ఏర్పాటుకు త్వరలోనే పర్యావరణ ప్రేమికుడు , చిట్యాల గ్రామ వాస్తవ్యుడు ముప్పిడోజు నరేంద్రాచారి గడక 1000 స్టీల్ ప్లేట్స్ మరియు 800 స్టీల్ వాటర్ గ్లాస్ డొనేట్ చేయడానికి ముందుకు వచ్చారు.ఈ సందర్భంగా వారికి గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవకాశాన్ని కచ్చితంగా గ్రామ ప్రజలు వాడుకోవాలని, పర్యావరణ పరిరక్షణలో మేము సైతం అంటూ భాగస్వాములు కావాలని సర్పంచ్ గారు కోరారు. ఇట్టి స్టీల్ బ్యాంకు త్వరలోనే ఒక ప్రకటన ద్వారా అందుబాటులోకి తెస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ , వార్డ్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి దేవేందర్ రెడ్డి ,గ్రామ ప్రజలు, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# స్వర్ణ భారతీ ట్రస్ట్ ఉచిత వైద్య సేవలు అభినందనీయం.....





కోదాడ ఏప్రిల్ 24 మెట్రో ఉదయం.........

నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న కృషి అభినందనీయమని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని లక్ష్మీపురం కాలనీ 1వ వార్డులో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లీశ్వరి, స్థానిక కౌన్సిలర్ సామినేని రజని ,నరేష్ లతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. యశోద ఆసుపత్రి వైద్యులు 300 మందికి ఉచితంగా వైద్య సేవలు అందించగా, సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రి వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆపరేషన్ అవసరమైన వారిని సూర్యాపేటకు తీసుకువెళ్లారు. ఖరీదైన వైద్యాన్ని పేదలకు ఉచితంగా అందించడం గొప్ప విషయమని అందుకుగాను ఎంతో సేవ చేస్తున్న స్థానిక కౌన్సిలర్ సామినేని రజని, నరేష్, ట్రస్ట్ సభ్యులను కొనియాడారు.

ఈ సందర్భంగా వైద్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ, రాజశేఖర్, ఓరుగంటి కిట్టు, దేవరశెట్టి వెంకటేశ్వరరావు, కాలంగి వెంకటేశ్వర్లు, కందిబండ నాగేశ్వరరావు, వంకాయల ప్రసాద్, గుడుగుంట్ల సాయి, వెంపటి ప్రసాద్, వంకాయల స్వాతి, వంగవీటి రామారావు, వెంపటి వెంకటరమణ తదితరులు పాల్గొనారు...........

# కోదాడలో భక్తిశ్రద్ధలతో భగవాన్ శ్రీ సత్యసాయి ఆరాధన మహోత్సవాలు....





కోదాడ ఏప్రిల్ 24 మెట్రో ఉదయం.........

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 15వ ఆరాధన మహోత్సవాన్ని పురస్కరించుకుని కోదాడలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ సత్యసాయి సేవా సమితి మరియు శ్రీ సత్యసాయి యువజన విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. తెల్లవారుజామున ఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తన, మహిళలతో తీరొక్క పూలతో సహస్ర నామార్చన వంటి కార్యక్రమాలు కనుల పండువగ జరిగాయి. మధ్యాహ్నం 12 గంటలకు బాబా వారిని స్మరిస్తూ భక్తులు ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మహానారాయణ సేవ అన్నదానంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. బాబా చూపిన సేవా మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలి అన్నారు. బాబా కరుణా కటాక్షంతో పట్టణ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు...

## రోడ్డు భద్రతపై పలు సూచనలు పాటించాలి: భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర ఎస్పీ సిరిశెట్టి సంకీర్త



చిట్యాల మెట్రో ఉదయం న్యూస్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్ సేఫ్టీపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఎ్రైవ్ అలవ్ కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల పోలీసుల ఆధ్వర్యంలో గుంటూరుపల్లి గ్రామంలో హెల్మెట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ హాజరయ్యారు. గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు. సాంస్కృతిక కళాబృందం రోడ్ సేఫ్టీపై అవగాహన కల్పించారు. అనంతరం ఎమ్మెల్యే మరియు ఎస్పీ చేతుల మీదుగా 100 హెల్మెట్లను పంపిణీ చేసి, రోడ్డు భద్రతపై పలు సూచనలు చేయడం జరిగింది. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించడం జరిగింది.అలాగే గ్రామ ప్రజలు “నో హెల్మెట్ – నో ఎంట్రీ” అనే నినాదంతో ముందుకు రావడం జరిగిందని అధికారులు తెలిపారు.బి

## కాకతీయ కళల జాతర పోస్టర్ ఆవిష్కరణ



చిట్యాల మెట్రో ఉదయం న్యూస్

మే 2,3 తేదీలలో కే యూ లో జరిగే సాంస్కృతిక పోటీలకు కళాకారుల ఆహ్వానం మేరకు ఓరుగల్లు కళా సంపదను కాపాడుకునే ప్రయత్నంలో భాగంగా చేపట్టిన “కాకతీయ కలల జాతర” సన్నాహక కార్యక్రమాన్ని పురస్కరించుకొని శుక్రవారం చిట్యాల మండల కేంద్రంలో స్థానిక కళాకారుల సమక్షంలో పోస్టర్ ఆవిష్కరించారూ ఈ కార్యక్రమ కోఆర్డినేటర్ జూపాక శివ మాట్లాడుతూ మే నెల 2 ఒ3 తేదీలలో హనుమకొండ కాకతీయ యూనివర్సిటీలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ జానపద కళా రూపాలకు అనుభవం ఉన్న న్యాయనిర్ణీతల సమక్షంలో ఈ పోటీలు జరుగుతాయి, ఇందులో విజేతలైన కళాకారులకు మే నెల 8, 9,10 తారీకులలో జరగబోతున్న “కాకతీయ కళల జాతర” మహా సాంస్కృతిక సమ్మేళనం కార్యక్రమంలో విభాగాల వారీగా బహుమతి ప్రధానం ఉంటుంది అనీ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ కళాకారులు చింతల రమేష్, మండల కళాకారుల అధ్యక్షులు గూడెపు రజనీకాంత్ పుల్ల ప్రతాప్, గోల్కొండ బుచ్చన్న, మ్యాదరి సునీల్, కల్లేపల్లి సతీష్, దాసారపు నరేష్ ,నిమ్మలవెంకటేష్ ,హర్షవర్ధన్, జన్నె యుగంధర్, దూడపాక దివాకర్ దూడపాక శ్రీను బండి శ్రీనివాస్ హనుమకొండ రాము తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న బాలున్ని పరామర్శించిన చిట్యాల మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్



చిట్యాల మెట్రో ఉదయం న్యూస్

నైన్ పాక గ్రామ పంచాయతీ కార్మికుడు కాశి పాక రమేష్ కుమారుడు దినేష్ అనారోగ్యంతో ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు అన్న విషయం తెలుసుకున్న చిట్యాల మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ ఎంజీఎం ఆసుపత్రికి పోయి బాధితున్ని ఆరోగ్యం సమస్య తెలుసుకొని వారిని పరామర్శించి వారికి మనో ధైర్యం నింపారు వారి వెంట మురహరి తిరుపతి తదితరులు ఉన్నారు

## పౌరుల భాగస్వామ్యంతోనే గ్రామ స్వరాజ్యం....



కోదాడ ఏప్రిల్ 24 మెట్రో ఉదయం.........

గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సిద్ధించాలంటే ప్రతి పౌరుడు గ్రామాభివృద్ధిలో భాగస్వామి కావాలని నరసింహపురం సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ పిలుపునిచ్చారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పంచాయతీలు కీలకమని, అవి బలంగా ఉన్నప్పుడే దేశం సుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు. గ్రామస్తులంతా వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, మరుగుదొడ్లను వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతామని అందరితో సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్, వార్డ్ సభ్యులు వీరబోయిన నరేష్, రేవూరి కళ్యాణి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, అంగన్వాడీ,ఆశ, సమబావన సంఘం లీడర్లు, గ్రామ పెద్దలు, మహిళలు,యువత పాల్గొన్నారు...

## మే 5న జనగామలో హిందూ సమ్మేళన సమావేశం..!



ఉదయం, పాలకుర్తి, కమ్మగాని రమేష్ గౌడ్, సీనియర్ జర్నలిస్టు.

జనగాం జిల్లా కేంద్రంలో బాలాజీ నగర్ ఎల్లమ్మ గుడి వద్ద హిందూ సమ్మేళన సమితి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. బాలాజీ నగర్,సాయి నగర్ కురుమవాడ బస్తీల హిందూ సమ్మేళ కమిటీని ఏర్పాటు చేశారు. ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యదర్శి దొంతుల శేఖర్ సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో సమితి సభ్యులు కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దూడల రమేష్, ప్రధాన కార్యదర్శిగా బేలీదే శ్రీధర్, గౌరవ అధ్యక్షులుగా ఫకీరు యాదగిరి రెడ్డి, కోశాధికారిగా బత్తిని చొక్కయ్య మహిళా ప్రముఖుగా దూడల శోభారాణి,భూదారపు లావణ్య కార్యదర్శులుగా పోగుల జైపాల్ రెడ్డి, దోసపాటి శ్రీనివాస్,గోపగోని ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా కాంటూరి అంజాజి, కాముని రాము, ప్రచార కార్యదర్శిగా పిట్టల గణేష్ ను ఎన్నుకున్నారు. మే 5వ తేదీన మంగళవారం ఉదయం 10 గంటలకు సాయిరాం కన్వెన్షన్ లో సమ్మేళనము జరుగుతుందని, సమ్మేళన సమితి అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు.హిందువులందరూ పెద్ద సంఖ్యలో సమ్మేళనంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్ఎస్ఎస్ నగర కార్యవాహ ఇట్టబోయిన రాజు, గొల్లపల్లి వెంకటరత్నం, వేముల సదానందం, సత్యం తో పాటు పలువురు బస్తీ వాసులు పాల్గొన్నారు.

## పాపిరెడ్డి నగర్ అభివృద్ధికి ఎమ్మెల్యే కట్టుబడి ఉన్నారు

- పాపిరెడ్డి నగర్ బస్తీవెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి



కూకట్ పల్లి, ఏప్రిల్ 24 (మెట్రో ఉదయం)

పాపిరెడ్డి నగర్ బస్తీ అభివృద్ధికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ కట్టుబడి ఉన్నారని బస్తీ అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డి తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ డివిజన్ లో గల పాపిరెడ్డి నగర్ బస్తి లోని రోడ్ నెం.01,02 లలో భూగర్భ డ్రైనేజీ పనులకు శుక్రవారం చంద్రారెడ్డి తో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఆర్ .భగవంత రెడ్డి, పేర్ని ధర్మారావు, మహేష్ గౌడ్, ప్రభాకర్, ఆర్. తిరుపతిరెడ్డి, జిబి కన్నారావు, తాటికిరణ్, పి.శంకర్ రెడ్డి, వనం ఆంజనేయులు, కే.యాదగిరి, ఎం కనక రెడ్డి, డి తిరుపతిరెడ్డి, సి.హెచ్ సత్యనారాయణ రెడ్డి, హెచ్. రాజు రెడ్డి, గోపాల్, శరత్ రెడ్డి, అరుణ, లక్ష్మి, సులోచన, పద్మ, శోభ, జాలి తదితరులు పాల్గొన్నారు.

## మూసాపేట్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి, ఏప్రిల్ 24 (మెట్రో ఉదయం)

కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ జనతా నగర్ లో రూ.6.8 లక్షలతో నిర్మించతలపెట్టిన వాటర్ వర్క్స్ పనులను కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. వేసవిలో నీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో ఈ పనులను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన 'మిషన్ భగీరథ' ద్వారా ప్రతి గడపకూ స్వచ్ఛమైన తాగునీటిని అందించామన్నారు. అదే స్ఫూర్తితో నియోజకవర్గంలోని ప్రతి బస్తీలో మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మూసాపేట్ డివిజన్ అభివృద్ధికి ఎమ్మెల్యే కృష్ణారావు ఎంతో చొరవ చూపుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు జిల్లా గోపాల్, తుకారాం, మల్లేష్, ఆశీర్వాదం, సత్యనారాయణ, రాము, నరేష్, అరుణ్, వినోద్, కృష్ణ, శ్రీశైలం, మంగమ్మ, శ్యామల, హరిత, సంధ్య, శిరీష, శాంత జలమండలి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పైగా 11 కెవి విద్యుత్ లైన్లు...

- 8 ఏళ్లుగా పరిష్కారం లేదు - మహిళ ఆవేదన



కాప్రా, ఏప్రిల్ 24 (మెట్రో ఉదయం)

కుషాయిగూడ సెక్షన్ పరిధిలోని జై జవాన్ కాలనీలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం బయటపడింది. ఇంటి పైగా వెళ్తున్న 11 కెవి విద్యుత్ తీగలను తొలగించాలని ఎనిమిదేళ్లుగా విజ్ఞప్తులు చేస్తున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో కాలనీకి చెందిన శ్రీలత తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం, తమ ఇంటి పైగా ప్రమాదకరంగా వెళ్తున్న విద్యుత్ లైన్ల కారణంగా ఎప్పుడైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. పలుమార్లు వినతి పత్రాలు సమర్పించినా స్పందన లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఇటీవల అధికారులను సంప్రదించగా, లైన్ల మార్పిడి కోసం రూ.1,92,000 కాంట్రిబ్యూషన్ చెల్లించాలని సూచించినట్లు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన సాంక్షన్ పత్రాలు చూపించాలని అడిగితే స్పష్టమైన సమాధానం ఇవ్వకుండా సుమారు రూ.4 లక్షలు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. ఇంత భారీ మొత్తాన్ని చెల్లించే స్థోమత తమకు లేదని చెప్పినా వినిపించుకోలేదని వాపోయారు. "మా వద్ద డబ్బు ఉంటే



మురికివాడలో ఇల్లు ఎందుకు కట్టుకుంటాం?" అంటూ ఆమె ప్రశ్నించారు. ఇంటి పైగా ఉన్న విద్యుత్ తీగల వల్ల ఎప్పటికప్పుడు ప్రాణ భయం వెంటాడుతుందని చెప్పారు. అదే సమయంలో ప్రమాదం జరిగితే ఇన్సూరెన్స్ రూపంలో రూ.5 లక్షలు వస్తాయని అధికారులు నిర్లక్ష్యంగా వ్యాఖ్యానించడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు బాధితురాలి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని కాలనీ వాసులు, ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు

# "చేతికి పని... జీవితానికి వెలుగు"

- జన శిక్షణ సంస్థాన్ - నిరుపేదల జీవితాల్లో నిశ్శబ్ద విప్లవం



**నవిత కుట్టు మిషన్ శిక్షణ అందిస్తున్న మహిళ**

ఖమ్మం, ఏప్రిల్ 24 మెట్రో ఉదయం

ఖమ్మం: దేశంలో అనేక కుటుంబాలు పేదరికం, అక్షరాస్యత లోపం, అవకాశాల కొరతలతో చీకట్లో మగ్గుతున్న వేళ... ఒక చిన్న ఆశాకిరణంలా వెలుగొందుతోంది జన శిక్షణ సంస్థాన్ (జీూా). మినిస్ట్రీ అఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంట్రెప్రేంయూర్షిప్ ఆధ్వర్యంలో స్థానిక సంభాని గగర్లో నడుస్తున్న ఈ కార్యక్రమం ఎంతో మంది నిరుపేద మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతుంది. పరిమిత కాలం శిక్షణలో భాగంగా ఇక్కడ ఇంటిలో ఉండే మహిళలకు కుట్టు శిక్షణలో నిపుణురాలైన నవిత, బ్యూటీషియన్ స్రవంతి ల ద్వారా కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణ మాటలకే పరిమితం కాకుండా, నిజ జీవితాలను మార్చే శక్తిగా మహిళలను తీర్చిదిద్దుతోంది. గ్రామీణ ప్రాంతాల్లోనూ, పట్టణాల అట్టడుగు వర్గాల్లోనూ చదువు మధ్యలో మానేసిన యువత, ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న మహిళలు, ఇవాళ JSS ద్వారా కొత్త దారి కనిపెడుతున్నారు. వారి ఇంటి దగ్గరే శిక్షణ అందిస్తూ కుట్టు, బ్యూటీషియన్ పనులు, చిన్న నైపుణ్యాలను నేర్పిస్తోంది. ఒకప్పుడు రోజువారీ కూలి కోసం ఎదురు చూసిన చేతులు. ఇప్పుడే ఆత్మవిశ్వాసంతో స్వయం ఉపాధిని నిర్మిస్తున్నాయి. ఒకప్పుడు ఆర్థికంగా బలహీనంగా ఉన్న కుటుంబాలు ఇప్పుడే గౌరవంగా జీవిస్తున్నాయి. ఈ మార్పులో ముఖ్యంగా మహిళల పాత్ర విశేషం. ఇంటి పనులకే పరిమితమైన వారు భవిష్యత్తులో కుటుంబానికి ఆధారంగా మారుతున్నారు. తమ చేతులతో సంపాదిస్తూ... పిల్లలకు మంచి భవిష్యత్తు అందించనున్నారు. వారిలో కనిపిస్తున్న ఆత్మగౌరవం ఈ పథకం నిజమైన విజయానికి నిదర్శనం.

### జన శిక్షణ సంస్థాన్ మహిళలకు ఎంతో అండ

### కుట్టు శిక్షణలో నిపుణురాలైన నవిత

జన శిక్షణ సంస్థాన్ లక్ష్యం స్పష్టంగా ఒకటే– "స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి... జీవనోపాధి ద్వారా గౌరవం." అందించే లక్ష్యంతో ముందుకుపోతుందని, ఇది మహిళలకు ఎంతో అండగా ఉంటుందని కుట్టు శిక్షణ అందిస్తున్న నవిత అన్నారు. కనీసం కత్తెర కూడా పట్టుకోలేని మహిళలు మా దగ్గర శిక్షణ పొందిన తరువాత నైపుణ్యం కలిగిన మహిళలుగా తయారై తమ కాళ్లపై తాము నిలబడుతున్నారని ఆమె తెలిపారు. సమాజంలో మార్పు పెద్ద పెద్ద మాటలతో రాదని, చిన్న నైపుణ్యాలతో పెద్ద జీవితాలను నిర్మించే ఇలాంటి కార్యక్రమాలతోనే వస్తుందని ఆమె చెప్పారు.

### మహిళలకు అపూర్వ అవకాశం

### బ్యూటీషియన్ స్రవంతి

జన శిక్షణ సంస్థాన్ ద్వారా ఇప్పటివరకు రెండువేల



మందికి వరకు శిక్షణ ఇచ్చామని, ఇక్కడ 45 రోజుల శిక్షణ అనంతరం కొంతమంది దాతల సహకారంతో కుట్టు మిషన్లు కూడా అందించనున్నట్లు స్రవంతి తెలిపారు. ఒక చిన్న శిక్షణ ఒక పెద్ద మార్పుకు నాంది అవుతుందని, ఒక చిన్న అవకాశం ఒక కుటుంబం భవిష్యత్తును మార్చుతుందని ఆమె చెప్పారు. ఇలా అనేక జీవితాల్లో వెలుగు నింపుతూ, "చేతికి పని -- జీవితానికి గౌరవం" అనే నినాదాన్ని జన శిక్షణ సంస్థాన్ నిజం చేస్తోందని ఆమె తెలిపారు.



# భూగర్భ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు

- మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తా
- పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

కూకట్ పల్లి, ఏప్రిల్ 24 (మెట్రో ఉదయం)

పాపిరెడ్డి నగర్ లో భూగర్భ డ్రైనేజీ పనులకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నామని పిఎసి చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ సర్కిల్, వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని రోడ్ నంబర్ 01, 02 బి బ్లాక్ లో రూ. 21 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పనులను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ, పాపి రెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అరికపూడి గాంధీ మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకువస్తే సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఎల్లప్పుడూ ముందుంటానని అన్నారు. పాపిరెడ్డి నగర్ కాలనీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చర్ల రామకృష్ణారెడ్డి, మాయ రాజయ్య, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, ఈరెడ్డి



దేవేందర్ రెడ్డి, మాయ బాల నరసయ్య, డాకురి అక్కిరెడ్డి, శ్రీ కాంత్ బూలక్ష్మి, ఎడ్ల సంపత్ రెడ్డి, మహేష్, శరత్ రెడ్డి, జీవన్, స్వామి, భిష్ణు రామ్, అశోక్, శ్రీనివాస్ రెడ్డి, శోభా రెడ్డి, టి వి పద్మ, సులోచన, పద్మ, వెంకట లక్ష్మి, మనోజ్, రమేశ్, మల్లికార్జున్, ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం సేకరణపై సమీక్షా సమావేశం




చిట్యాల, నల్లగొండ: ఏప్రిల్ 24(మెట్రో ఉదయం):

చిట్యాల మండల తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం వరి ధాన్యం సేకరణపై నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఎంసీ, రెవెన్యూ అధికారులు, ఏఎంవీఐ, మిల్లర్లు, లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, ప్యాక్స్ సొసైటీ సీఈఓలు, పీపీసీ సెంటర్ల ఇన్‌చార్జీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో అశోక్ రెడ్డి మాట్లాడుతూ మిల్లర్లకు కీలక సూచనలు చేశారు.

మిల్లులకు వచ్చిన లారీలను అదే రోజు అన్‌లోడ్ చేయాలని, రోజుకు మొత్తం 54 లారీలను ఖాళీ చేయాలని ఆదేశించారు. ప్రతి మిల్లుకు జీపీఓలను నియమించి, వచ్చిన లారీలను సీరియల్ ప్రకారం అన్‌లోడ్ చేయాలని తెలిపారు. అలాగే ప్యాక్స్ కేంద్రాల్లో ఎక్కడా లారీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు మిల్లులకు వచ్చి ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఆర్డీవో సూచనలను మిల్లర్లు, లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాటిస్తామని అంగీకరించారు. వరి ధాన్యం సేకరణ ప్రక్రియను సక్రమంగా నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆర్డీవో స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ విజయ్ కుమార్, ఏఎంవీఐ లావణ్య, సివిల్ సప్లై డిటి దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# కరకగూడెం పెట్రోల్ బంక్‌లో ఇంధన కొరత....

- పెట్రోల్ లేక ప్రజలు ఇబ్బందులు
- సరఫరా ఎప్పుడు..?
- రిపేర్ కారణమా...?
- దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి
- వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజల ఆవేదన...
- వినియోగదారులకు సహకరించాలని విజ్ఞప్తి....

కరకగూడెం,ఏప్రిల్ 24 ( ఉదయం )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని పెట్రోల్ బంక్‌లో ఇంధనం ఐదు రోజుల నుండి అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజువారీ అవసరాల కోసం వాహనాలను వినియోగించే ప్రజలు పెట్రోల్ లేకపోవడంతో తమ పనులను పూర్తి చేయలేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఉద్యోగులకు, రైతులకు, అత్యవసర సేవల కోసం వెళ్లాల్సిన వారికి ఈ సమస్య మరింత భారంగా మారింది. పెట్రోల్ సరఫరా ఎందుకు నిలిచిపోయింది అనే విషయంలో స్పష్టత లేకపోవడం ప్రజల్లో ఆందోళనకు కారణమవుతోంది. "ఎప్పుడు పెట్రోల్ వస్తుంది..?", "బంక్‌లో ఏదైనా రిపేర్ జరుగుతోందా?", "సరఫరాలో అంతరాయం ఎందుకు వచ్చింది..?" సాంకేతికంగా ఇబ్బందులు ఉన్నాయా వంటి అనేక ప్రశ్నలు ప్రజలలో తలెత్తుతున్నాయి. కానీ యాజమాన్యం నుండి సరైన సమాచారం అందక పోవడంతో వినియోగదారులు అయోమయానికి గురవుతున్నారు. పెట్రోల్ కోసం ప్రజలు సమీప ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనివల్ల అదనపు ఖర్చుతో పాటు సమయం కూడా వృథా అవుతోంది. కొంతమంది అయితే తమ పనులను వాయిదా వేసుకోవాల్సి వస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సమస్యలు ఎక్కువగా ప్రభావం చూపుతున్నాయి. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు, పెట్రోల్ బంక్ యాజమాన్యం తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. సరఫరా సమస్యకు గల కారణాలను వెల్లడించి, త్వరగా ఇంధనం అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వినియోగదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని త్వరితగతిన పరిష్కారం చూపడం అవసరం అని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు...




# 28న ఓయూలో పూలే - అంబేద్కర్ జయంతోత్సవాలు

నాచారం, ఏప్రిల్ 24 (మెట్రో ఉదయం):

ఈనెల 28వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో పూలే--అంబేద్కర్ మహనీయుల జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మధ్యాహ్నం 1 గంటకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమాన్ని వెనుకబడిన కులాల సమాఖ్య (బీసీఎఫ్), బీసీ ఇంటలెక్చువల్ ఫోరం, 42 శాతం బీసీ రిజర్వేషన్ పోరాట సమితి, డీబీఎస్ఏ, పీడీఎస్యూతో పాటు పలు సంఘాలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమానికి బీసీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు నాగనమోని చెన్నారాములు ముదిరాజ్ అధ్యక్షత వహించనున్నారు. ఇప్పటికే ఆర్ట్స్ కాలేజ్ వద్ద కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఆదివాసీ, మైనారిటీలు ఐక్యంగా కలిసి రాజ్యాంగ పరిరక్షణ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చిత్తశుద్ధితో అమలు చేయాలని డాక్టర్ అవ్వారు వేణు కుమార్ డిమాండ్ చేశారు. బహుజన రాజ్యాధికార సాధన కోసం అన్ని వర్గాలు కలిసికట్టుగా పోరాడాలని డీబీఎస్ఏ రాష్ట్ర కోఆర్డినేటర్ జంగిలి దర్శన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఐఏఎస్ టీ చిరంజీవులు, ప్రముఖ మేధావి ప్రొఫెసర్ కంచ ఐలయ్య, మాజీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, మాజీ డీజీపీ డాక్టర్ జె. పూర్ణచంద్రరావు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఇతర మేధావులు, విద్యార్థి సంఘాల నాయకులు కూడా పాల్గొననున్నారు.



# చలివేంద్రం ప్రారంభం...



ఉదయం, పాలకుర్తి, కమ్మగాని రమేష్ గౌడ్, సీనియర్ జర్నలిస్టు.

పాలకుర్తి మండల ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ కూడలి వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులతో కలిసి సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్ ప్రారంభించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండాకాలంలో ప్రయాణికులు, గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు తదితరులు దాహార్తిని తీర్చుకునేందుకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్ తెలిపారు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందించడం గ్రామ పంచాయతీ ప్రధాన బాధ్యత అని అన్నారు. మండల కేంద్రానికి వచ్చే ప్రజలు ఎండ తీవ్రత వల్ల ఇబ్బందులు పడకుండా ఉండేందుకు చల్లని తాగునీరు అందించాలనే ఉద్దేశంతో చాకలి ఐలమ్మ కూడలి వద్ద ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని, ప్రజల సమస్యల పరిష్కారానికి గ్రామ పంచాయతీ కట్టుబడి ఉందని అన్నారు. ఎండాకాలంలో ప్రయాణికులు, గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు తదితరులు దాహార్తిని తీర్చుకునేందుకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్ తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందించడం గ్రామపంచాయతీ ప్రధాన బాధ్యత అని అన్నారు. మండల కేంద్రానికి వచ్చే ప్రజలు ఎండ తీవ్రత వల్ల ఇబ్బందులు పడకుండా ఉండేందుకు చల్లని తాగునీరు అందించాలనే ఉద్దేశంతో చాకలి ఐలమ్మ కూడలి వద్ద ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని, ప్రజల సమస్యల పరిష్కారానికి గ్రామపంచాయతీ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గాదెపాక కిరణ్, గ్రామ కార్యదర్శి రుబీనా, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు మామిండ్ల కవితా శోభన్ బాబు, దాసరి అనూష మధు, సలేంద్ర కళ్యాణి సందీప్, వీరమనేని హనుమంతరావు, కామారపు సునీల్, సలేంద్ర రమాసోమన్న ,కమ్మగాని సుధాకర్ గౌడ్, కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, కత్తి దస్తగిరి, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.




## చిన్న కాపర్తిలో గ్రామసభ నిర్వహణ



చిట్యాల, నల్లగొండ: ఏప్రిల్ 24(మెట్రో ఉదయం):

జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో ప్రత్యేక గ్రామసభను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, రైతులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్, కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొని గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. పారిశుద్ధ్యం, ఉపాధి హామీ పథకం, రైతుల సమస్యలు, మహిళా సాధికారత వంటి అంశాలపై విస్తృతంగా చర్చించి ప్రజల అభిప్రాయాలను సేకరించారు. ప్రజాస్వామ్యానికి గ్రామ పంచాయతీలు పునాదిగా నిలుస్తాయని, గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధనలో పంచాయతీ రాజ్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తోందని ఈ సందర్భంగా తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తీర్మానించారు.

## పంచాయతీ సిబ్బందికి సన్మానం



చిట్యాల, నల్లగొండ: ఏప్రిల్ 24(మెట్రో ఉదయం):

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి శుక్రవారం ఘన సన్మానం నిర్వహించారు. ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి, పారిశుద్ధ్యానికి సేవలందిస్తున్న సిబ్బందిని శాలువాలతో కప్పి గౌరవించారు. సంస్థ వ్యవస్థాపక చైర్మన్ మేడి హరికృష్ణ మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది సేవలు అమూల్యమని అన్నారు. ఎండనక, వాననక గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఇలాంటి క్షేత్రస్థాయి సిబ్బందిని గుర్తించి ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వలిగొండ పరమేష్, ఉప సర్పంచ్ బెల్లి భవాని, వార్డ్ సభ్యురాలు నర్రా రాములమ్మ, అంగన్వాడీ టీచర్లు అరుణ, ఇంద్ర, ఆశా వర్కర్లు నాగరాణి, రజిత, గ్రామ పెద్దలు మేడి శ్రీను, దూదిగామ మల్లయ్య పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కార్మికులకు మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ



కొడిమ్యాల, ఏప్రిల్ 24 (మెట్రో ఉదయం): రిపోర్టర్ కొండూరి సురేష్

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం గంగారం తండా గ్రామంలో ఉపాధి హామీ కార్మికులకు సుమారు 150 మజ్జిగ ప్యాకెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంగారం తండా గ్రామ సర్పంచ్ వినోద్ నాయక్,గ్రామ కార్యదర్శి రమేష్, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ... ఎండ తీవ్రత వల్ల ఇటీవల ఉపాధి హామీ సైడ్ లో భాగంగా కూలీలకు రెండు సార్ల ఫోటో తీయడం చాలా ఇబ్బంది జరుగుతుంది కాబట్టి చల్లటి పూట వచ్చి పని చేసి తొందరగా ముగించుకోవాలని కోరడం జరిగింది.

## వాటర్ మెన్ మహేష్‌కు ఆర్థిక సాయం..



ఉదయం, పాలకుర్తి, కమ్మగాని రమేష్ గౌడ్, సీనియర్ జర్నలిస్టు.

గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ లో ఉండి ఇంటికి వచ్చి కోలుకుంటున్న పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయితీ వాటర్ మెన్ మహేష్ ను సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్ , ఉప సర్పంచ్ గాదెపాక కిరణ్ కుమార్, పంచాయతి కార్యదర్శి, వార్డు సభ్యులు కలిసి మహేష్ నివాసానికి వెళ్లి, బాగోగులు తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ నుండి 20000 ఇరవై వేయిల రూపాయలు అందజేశారు.







## " పర్యావరణ పరిరక్షణ...."

9581419999
ఉదయం
WWW.METROUDYAM.COM

సమాజానికి పట్టిన చీడపురుగు...
పర్యావరణ కాలుష్యం,
పర్యావరణం అపరిశుభ్రంగా మారి
అంటురోగాలకు నిలయం కాకముందే
ప్రజలు అప్రమత్తంగా ఉండి...
పరిసరాలను పరిరక్షించి
సమాజ శ్రేయస్సుకు పాటుపడాలి,
ప్రజా సంక్షేమమే దేశ సౌభాగ్యం కావాలి,
మలేరియా,ఫైలేరియా,డెంగ్యూ వంటి
వ్యాధులకు స్వస్తి పలకాలి,
వ్యక్తిగత,శుచి, శుభ్రతలను పాటించి..
కరోనా వంటి మహమ్మారిని తరిమి కొట్టాలి,
చెత్తను పూడ్చిలేదా కాల్చి...
పర్యావరణ కాలుష్యాన్ని పారద్రోలాలి,
ప్రాణ వాయువు పరిరక్షణకై పాటు పడాలి ,
వీధికొక చెత్త కుండీలను నిర్మించుకోవాలి,
ఆరోగ్యమే మహా భాగ్యమని నినదించాలి,
పర్యావరణ పరి శుభ్రత...




అందరి బాధ్యతగా గుర్తించాలి"

**రచన : రాయవరపు సరస్వతి చోడవరం, అనకాపల్లి జిల్లా**

## ( వ్యాసం)
## వ్యవసాయం

9581419999
ఉదయం
WWW.METROUDYAM.COM

భారతదేశం వ్యవసాయక దేశం. రైతు అహర్నిశలు కష్టపడి దేశ ప్రజలకు ఆహారాన్ని అందిస్తున్నాడు... వానలకు వరదలకు తట్టుకొని సేద్యాన్ని నమ్ముకుని బ్రతుకుతున్నాడు... అలాంటి రైతుకి ప్రభుత్వం ప్రజలు అండగా ఉండాలి... అన్నం తినే ప్రతి ఒక్కరు కూడా రైతు యొక్క కష్టాన్ని తెలుసుకుని వీలైనంత సహాయాన్ని అందివ్వాలి... నేటి ప్రజలకు రైతు పండించే పంట గురించి అవగాహన లేదు... అందుకే వ్యవసాయం గురించి రైతు పడే కష్ట నష్టాలు నూతన వరి వంగడాలు గురించి తెలుసుకోవడానికి ప్రాథమిక విద్య నుండే విద్యార్థులకు ఒక పీరియడ్ గా పెట్టినట్లయితే కొంతవరకు అవగాహన కలుగుతుంది... డిగ్రీ పరిధిలో అగ్రికల్చర్ గురించి స్పెషలైజేషన్స్ ఉన్నాయి.... కానీ ఈ ప్రాథమిక విద్య నుండే సేద్యం గురించి తెలియజేస్తే విద్యార్థులు ఉత్సాహంగా వ్యవసాయం వైపు కూడా అడుగులు వేస్తారు... వ్యవసాయం వైపు ఆకర్షణీయమైన రాయితీలు ప్రభుత్వం ప్రకటిస్తే ప్రజలంతా అటువైపే మొగ్గుతారు.... రైతు రాజ అవుతాడు ... దేశం సుభిక్షం అవుతుంది...
మీరేమంటారు.. కవి మిత్రులారా...




**శ్రీమతి సత్య వీణ మొండ్రేటి**

## నిగ్రహం

9581419999
ఉదయం
W

భగవంతుడు అనుగ్రహించినా
మనసు నిగ్రహించుకోకపోతే జీవితం కష్టమవుతుంది.
జీవితం చెప్పే కఠిన పాఠం ఇదే అవకాశాలు, అదృష్టం, దీవెనలు వచ్చినా మనసు అదుపులో లేకపోతే అవి చేతుల్లో నిలవవు. కోపం, అధిక ఆశ, ఇతరులతో పోలికలు ఇవే మన శాంతిని మెల్లగా నాశనం చేస్తాయి. మనసు ప్రశాంతంగా ఉన్నప్పుడే నిజమైన సంతోషం మనలో పుడుతుంది.

దీవెనలు జీవితం ఇస్తాయి,
నిగ్రహం వాటికి నిలబెడుతుంది.



**కొత్త విరిత సైకాలజీ,బాడీ లాంగ్వేజ్,హ్యూమన్ బిహేవియర్ ఐ ఐ టి ఖరగ్‌పూర్, గౌహతి, ఖరగ్పూర్**

## మంచి - చెడు"

9581419999
ఉదయం
WWW.METROUDYAM.COM

కొందరికి మంచి అనిపించినది
ఎందరికో చెడుగా తోచవచ్చును
ఎందరో మంచిగా తలచిన పని
కొందరికి చెడుగా కనపడవచ్చు
తిలిసీతెలియక ఒకరో ఇద్దరికో
మన మాటలతూటాల వలనో
చేతలతోనో చెడుజరిగితే తల్లడిల్లే
సలలిత హృదయులు కొందరుంటే
తెలిసి మరీ ఉద్దేశ్యపూర్వకంగా
ఎందరినైనా తమస్వార్థం కోసం
ఇబ్బందిపెడుతూ బలిపశువుల చేసే
తెలివైన మేధావులెందరో..నేడు
వారిపై అపలేని ఆవేశమొచ్చినా..
స్వలాభమైన పొందుతున్నారనుకుందాం

తమకెలాంటి లాభంలేకున్నా సరే
ఇతరులను చూసి అసూయపడి
అబద్దాలు చెప్పేవారిని క్షమించటం
భాదితుల తెలివి తక్కువతనమే
అసలైన అమాయకత్వ లక్షణమే!

వారు జంతువుల కన్నా హీనం
పశువుల కన్నా నీచమనిపించటం
ఆవేశం కాదు - కనీస మా'నవ భావం



**వల్లాల విజయలక్ష్మి(గెజిటెడ్ ప్రధానోధ్యాయిని) ఆలేరు**

# ఈ ఆకులతో మధుమేహం, ఊబకాయం రెండింటికీ చెక్.. ఎలాగో తెలుసా..!



ప్రస్తుత జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా అనేక అనారోగ్యాలు ప్రబలుతున్నాయి. మధుమేహం, ఊబకాయం లాంటి సమస్యలతో అనేక మంది బాధపడుతున్నారు. ఆ అనారోగ్య సమస్యల నుంచి బయటపడేందుకు చాలామంది అనేక ప్రయత్నాలు చేసి కూడా విఫలమవుతున్నారు. అయితే ఈ మధుమేహం, ఊబకాయం సమస్యలకు చెక్ పెట్టేందుకు జామ ఆకులు అద్భుత ఔషధంగా పనిచేస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ ఆకులను క్రమం తప్పకుండా తీసుకోవడంవల్ల ఈ రెండు సమస్యలకే కాకుండా అనేక ఇతర అనారోగ్య సమస్యలకు కూడా పరిష్కారం ఉంటుందని అంటున్నారు. జామాకు ప్రయోజనాలను ఇప్పుడు తెలుసుకుందాం..

### ప్రయోజనాలు..

జామ ఆకుల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. జామ ఆకుల్లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ మైక్రోబియల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి కడుపు పూతల నుంచి శరీరాన్ని రక్షించడంలో సహాయపడుతాయి. దగ్గు, దురద మొదలైన వాటితో బాధపడుతున్నవారు జామ ఆకులను తినాలి. ఎందుకంటే వీటిలో శరీరానికి ఉపశమనాన్ని అందించే యాంటీ అలర్జీ లక్షణాలు ఉంటాయి. అంతేకాదు జామ ఆకులను వివిధ రూపాల్లో తీసుకుంటే ఆరోగ్యం మెరుగుపడుతుంది. జామ ఆకులను క్రమం తప్పకుండా తీసుకుంటూ ఉంటే మగవారికి మేలు చేస్తుంది. సంతానలేమి సమస్యను దూరం చేస్తుంది. జామ ఆకుల సారాన్ని తీసుకుంటే స్పెర్మ్ నాణ్యత, కౌంట్ పెరుగుతుంది. జామ ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ నుంచి ఉపశమనం అందిస్తాయి. జామ ఆకులను రెగ్యులర్‌గా తింటే ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. జామపండుతో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో జామ ఆకులతో కూడా అంతకుమించి ప్రయోజనాలు పొందవచ్చునని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. జామాకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ మైక్రోబయిల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయి. జామ ఆకులు క్యాలరీ ఫ్రీ. ఇవి బరువు తగ్గడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి. జామ ఆకులను పచ్చిగా తిన్నా కూడా రుచిగా ఉంటాయి. కావాలనుకుంటే జ్యూస్‌లా చేసుకుని తాగవచ్చు. జామ ఆకులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చర్మం ముడతలు మాయమవుతాయి. మొటిమలు, నల్ల మచ్చలను తొలగించడంతో జామ ఆకులు సహాయపడతాయి. జామ ఆకులు హైపర్ పిగ్మెంటేషన్‌ను తగ్గిస్తాయి. జామ ఆకుల పేస్ట్‌ను అప్లై చేసుకుంటే మంచి ఫలితాలు పొందవచ్చు. జుట్టును ఒత్తుగా మార్చడంలో జామ ఆకుల సారం సహాయపడుతుంది. ఈ రసం తీసుకుంటే జుట్టు మూలాల నుంచి దృఢంగా మారుతుంది. జామ ఆకుల పేస్ట్‌ను తలకు రాసుకుంటే జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. జామ ఆకులలో కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి శరీరానికి సహాయపడే అనేక అంశాలు ఉన్నాయి. జామ ఆకుల టీ తాగితే రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గి, మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. అంతే కాదు శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరిచి గుండె జబ్బుల సమస్యలను దూరం చేస్తుంది. పిండి పదార్థాలు చక్కెరలుగా మారడాన్ని జామ ఆకుల సారం నియంత్రిస్తుంది. దాంతో మధుమేహం అదుపులో ఉంటుంది. ఊబకాయంతో బాధపడేవారు జామ ఆకుల టీ తీసుకోవాలి. జామ ఆకులతో తయారు చేసిన టీ తాగడంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా మారుతుంది. జామ ఆకుల టీతో జీర్ణ వ్యవస్థలో ఉన్న చెడు బ్యాక్టీరియా తొలగుతుంది. ఇందులోని డైటరీ ఫైబరీ జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. జామ ఆకులను తీసుకోవడంతో డెంగ్యూ నుంచి వేగంగా కోలుకోవచ్చు. జామ ఆకులను తీసుకుంటే రక్తంలో ప్లేట్‌లెట్స్ సంఖ్య వేగంగా పెరుగుతుంది. జ్వరం తీవ్రత సైతం తగ్గుతుంది.

# ఈ సీజన్‌లో చాలా మందికి వచ్చే గొంతు పొడిబారే సమస్య.. ఎందుకు వస్తుంది..



శీతాకాలం ముగిసి ఉష్ణోగ్రతలు పెరగడం ప్రారంభమైనప్పుడు, చాలా మందిలో ఒక సాధారణ సమస్య కనిపిస్తుంది. చాలా మందికి ఉదయం లేవగానే గొంతు ఎండి పోయినట్టు, గరుకుగా లేదా గొంతు బిగుసుకు న్నట్టు అనిపిస్తుంది. వసంత కాలం పూలతో అందంగా ఉన్నప్పటికీ, అదే సమయంలో గాలిలో పుప్పొడి స్థాయిలు పెరుగుతాయి, వాతావరణ మార్పులు వేగంగా జరుగుతాయి. ఈ మార్పులు శ్వాసకోశ మార్గానికి చికాకును కలిగించి గొంతు అసౌకర్యానికి కారణమవుతాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అలర్జీ సంబంధిత శ్వాస సమస్యలతో బాధపడుతున్నారు. భారతదేశంలో వసంత కాలంలో చెట్లు, గడ్డి నుంచి వచ్చే పాలెన్, ధూళి, కాలుష్యం, తేమ మార్పులన్ని కూడా గొంతు, శ్వాసనాళాలపై ప్రభావం చూపుతాయి.

### కారణాలు ఇవే..

అలాగే వసంతకాలంలో గొంతు ఎండిపోయినట్టు, పొడిగా అనిపించడానికి అనేక కారణాలు ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. వసంత కాలంలో మొక్కలు పెద్ద మొత్తంలో పుప్పొడిని విడుదల చేస్తాయి. ఈ చిన్న కణాలు శ్వాసలోకి వెళ్లినప్పుడు శరీరం హిస్టమిన్స్ ను విడుదల చేస్తుంది. దీంతో ముక్కు, గొంతులో వాపు వస్తుంది. దీని వల్ల గొంతు ఎండిపోవడం, దురద, దగ్గు, గొంతు గరుకుగా మారడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. గొంతులో చికాకుకు మరో సాధారణ కారణం పోస్ట్-నాసల్ డ్రిప్. ఈ పరిస్థితిలో మ్యూకస్ గొంతు వెనుక భాగంలో చేరుతుంది. ఇది నిరంతరం గొంతులోకి జారుతుంది. దీంతో నిరంతరం చికాకు, దగ్గు, గొంతు సవరించడం, గొంతు గరగర వంటి లక్షణాలు ప్రేరేపించబడతాయి. అలాగే వసంత కాలంలో ఉష్ణోగ్రతలు మారుతుంటాయి. పొడి గాలులు, ధూళి పెరుగుతాయి. కాలుష్యం ఎక్కువ అవుతుంది. ఇవి గొంతు ఎండిపోవడానికి కారణమవుతాయి. వీటితో పాటు ఇండోర్ వాతావరణాలు కూడా ఈ సమస్యకు దోహదం చేస్తాయి. గాజ గదుల్లో తేమ తగ్గిపోవడం వల్ల గొంతు, ముక్కు ఎండిపోతాయి. ఇంట్లోని పొడి గాలి శ్వాసకోశ మార్గానికి చికాకును కలిగించి అలెర్జీలు ఉన్న వారిలో లక్షణాలు మరింత తీవ్రతరం అవుతాయి.

# వేసవిలో కోకుమ్ జ్యూస్ లేదా ఉసిరి కాయ జ్యూస్.. రెండింటిలో దేన్ని తీసుకుంటే ఎక్కువ ఫలితం ఉంటుంది..?



వేసవి వేడి ఎక్కువగా పెరుగుతున్న సమయంలో ప్రజలు శరీరాన్ని చల్లగా ఉంచుకోవడానికి అనేక రకాల ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. ముఖ్యంగా శరీరాన్ని చల్లబరిచే పానీయాలను ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. వేసవిలో బయట మార్కెట్ లో లభించే శీతల పానీయాలకు బదులుగా సంప్రదాయ జ్యూస్ లను తీసుకోవడం మంచిది. వేసవిలో తీసుకోదగిన సహజ పానీయాల్లో కోకుమ్ జ్యూస్, ఉసిరి జ్యూస్ లు ముందు వరుసలో ఉంటాయని చెప్పవచ్చు. ప్రజలు కూడా వేసవిలో కోకుమ్ జ్యూస్, ఆమ్లా జ్యూస్ వంటి పానీయాలను ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. ఈ సంప్రదాయ సూపర్‌ఫుడ్స్‌తో తయారయ్యే ఈ జ్యూసులు శరీరానికి లోపల నుంచి చల్లదనం కలిగించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. కోకుమ్ పండ్లు, మొత్తం ఉసిరి కాయలు పోషకాలను అధికంగా కలిగి ఉంటాయి.

### తాజా జ్యూస్‌లను తీసుకోవడం శ్రేయస్కరం..

అయితే ప్రస్తుతం మార్కెట్లో సిరప్స్, పౌడర్ రూపంలో లభిస్తున్న జ్యూసులతో పోలిస్తే తాజా కోల్డ్-ప్రెస్డ్ జ్యూస్ లను తీసుకోవడం ఎక్కువ ప్రయోజనకరమని వైద్యులు చెబుతున్నారు. రెడీమేడ్ జ్యూసుల్లో కృత్రిమ రంగులు, రుచులు, రసాయనాలు ఉండే అవకాశం ఉంది. ఇవి ఆరోగ్య ప్రయోజనాలను తగ్గించవచ్చని కనుక తాజా జ్యూస్ లనే తీసుకునే ప్రయత్నం చేయాలని చెబుతున్నారు. అసలు వేసవిలో జ్యూస్ లను ఎందుకు తీసుకోవాలి.. కోకుమ్, ఉసిరి జ్యూస్ లలో ఏది శరీరానికి మేలు చేస్తుంది.. వంటి విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం. వేసవిలో జీర్ణవ్యవస్థ నెమ్మదిస్తుంది. అందుకే ఆహారాన్ని తక్కువగా తీసుకుంటారు. ఈ సమయంలో కోకుమ్ లేదా ఆమ్లా జ్యూస్ వంటి పానీయాలను తీసుకోవడం వల్ల శరీరానికి నీరు అందుతుంది. అవసరమైన పోషకాలు లభిస్తాయి. శరీరం లోపల నుంచి చల్లగా ఉంటుంది.

### కోకుమ్ జ్యూస్‌తో కలిగే లాభాలు..

ఇక కోకుమ్ జ్యూస్ ను కోకుమ్ పండుతో తయారు చేస్తారు. దీనిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అలాగే దీనిలో ఆంథోసైనిన్లు వంటి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇందులో గార్సినాల్ కూడా ఉంటుంది. ఇది యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలను, శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది. అలాగే దీనిలో హైడ్రాక్సీసిట్రిక్ యాసిడ్ వంటి ఆమ్లాలు కూడా ఉంటాయి. ఇవి జీర్ణశక్తిని మెరుగుపరచడంలో దోహదపడతాయి. అలాగే కొద్ది మొత్తంలో కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు కూడా ఇందులో ఉంటాయి. కోకుమ్ జ్యూస్ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. వేసవిలో వచ్చే అలసటను తగ్గిస్తుంది.

### ఉసిరికాయ జ్యూస్ అయితే..

ఉసిరి జ్యూస్ కూడా పోషకాలను కలిగి ఉంటుంది. మార్కెట్లో లభించే ప్యాక్డ్ జ్యూసుల్లో ఆమ్లా శాతం తక్కువగా ఉండే అవకాశం ఉంది. కాబట్టి లేబుల్ చూసి తీసుకోవడం మంచిది. తాజా ఆమ్లా జ్యూస్‌లో విటమిన్ సి 600-700 ఎస్త్ర వరకు ఉంటుంది. అలాగే పాలీఫెనాల్స్, ఫ్లేవనాయిడ్స్ బలమైన యాంటీ ఆక్సిడెంట్ చర్యను అందిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షిస్తాయి. ఇందులో కాల్షియం, ఐరన్, ఫాస్ఫరస్, పొటాషియం వంటి ఖనిజాలు కూడా ఉంటాయి. ఈ జ్యూస్ లో ఉండే అమినో యాసిడ్లు శరీర జీవక్రియకు మద్దతును ఇస్తాయి. ఉసిరి జ్యూస్ లో ఉండే ఫైబర్ జీర్ణక్రియకు మద్దతును ఇస్తుంది. ఇందులో క్యాలరీలు తక్కువగా ఉంటాయి కనుక రోజూ తీసుకోవడానికి అనుకూలంగా ఉంటుంది. ఉసిరి జ్యూస్ రోగనిరోధక శక్తిని పెంచి, శరీరానికి శక్తినిస్తుంది.

### దేన్ని తీసుకోవాలి..

కోకుమ్ జ్యూస్, ఉసిరి జ్యూస్ రెండూ కూడా ఆరోగ్యానికి మేలు చేస్తాయి. కోకుమ్ జ్యూస్ శరీరాన్ని బాగా చల్లబరుస్తుంది. వేసవిలో వచ్చే జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. జీరా, ఉప్పు కలిపి ఈ జ్యూస్ ను తీసుకోవడం ఇంకా ప్రయోజనకరంగా ఉంటుంది. అదే విధంగా ఆమ్లా జ్యూస్ శరీరాన్ని హైడ్రేట్ చేస్తుంది. కొలెస్ట్రాల్ తగ్గించడంలో సహాయపడుతుంది. మెటబాలిజాన్ని మెరుగుపరుస్తుంది. రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. కోకుమ్ జ్యూస్ శరీరాన్ని చల్లగా ఉంచడంలో కొంచెం ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. ఆమ్లా జ్యూస్ మొత్తం ఆరోగ్యానికి ఎక్కువ ప్రయోజనాలను అందిస్తుంది. ఈ రెండు జ్యూసులు కూడా ఆరోగ్యానికి మంచివే. ఏ జ్యూస్ తీసుకోవాలన్నది సొంత నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు.

# ఉదయం కవితోదయం

# సాహితీ కవనం

## కాల తరంగాలు



కాలం కలిసివస్తే---
కలల తీరాలకు కెరటాల్లా చేరతావు
క్షణాలను కమ్మగా గడుపుతావు॥

కాలం గడిస్తే---
గుండెల్లో తలపులు తట్టుకొస్తాయి
గడియారపు గంటలు మ్రోగిస్తాయి॥

కాలం ప్రవహిస్తే---
జీవితం నదిలా సాగుతుంది
ప్రకృతి పరవశాలు పంచుతుంది॥

కాలం నడిస్తే---
చిన్న చిన్న అడుగుల్లోనే
చిరునవ్వుల చిగుర్లు పూస్తాయి॥

కాలం నిలిచిపోతే---
పసిపాప నవ్వులో, ప్రేమల
ముద్దులో
ఒ క్కో
క్ష ణ ం
ఒ క్కో
యుగమై నిలుస్తుంది॥

కాలం పరుగెత్తితే---
అంబరాన్ని తాకే ఆశలతో
యవ్వనం గాలిలా దూసుకుపోతుంది॥

కాలం కరుణిస్తే---
కన్నీటి దారుల్లో కరిగిన మనసుకు
కాస్త వెలుగై ఆశ దిగి వస్తుంది॥

కాలం కరిగిపోతే---
చీకటి కమ్ముకున్న వేళల్లో కూడా
వెలుగు ఉదయం పుట్టుకొస్తుంది॥

కాలం మహిమలు చూపితే ---
అసాధ్యాన్ని సాధ్యమై మలచే శక్తిగా

జీవితానికి జయగీతంగా పాడిస్తుంది॥


కాలమే గురువు---
కాలమే కవిత---
కాలమే జీవన సత్యం!




గుండ్లపల్లి
రాజేంద్రప్రసాద్,
భాగ్యనగరం.

9581419999
ఉదయం
WWW.METROUDYAM.COM

## విశ్వ మానవ ప్రేమ మూర్తి



ఆయన ఒక
కారణ జన్ముడు
నవంబరు 23,
1926 పెద్ద
వెంకప్ప రాజు
ఈశ్వరమ్మ
దంపతులకు
పుట్టపర్తి
లోజన్మించినారు
ఆయనే... సత్యం.. ధర్మం...
శాంతి...
ప్రేమను పంచిన సత్య సాయి
బాబా
బుక్కపట్నం లో ప్రాధమిక విద్య
పదునాలుగేండ్ల వయసులోనే
భావాతీత
అనుబంధం
పుస్తకం పట్టక పోయినా...
అనర్గళంగా
ప్రతీ విషయం ప్రవచించడం...
గురువులకే ఆశ్చర్యం కలిగింది
బాలుడు దినదిన ప్రవర్ధమానమై
సత్య సాయి గా అవతరించినాడు
ప్రశాంతి నిలయం లో...
భజనలు...
ప్రవచనాలు...
నమ్మిన వారికి ఎన్నో
అపూర్వ ఘట్టాలు
సత్యం... శివం...
సుందరం
మూడు ప్రధాన కేంద్రాల
ఏర్పాటు...
ప్రతీ భక్తుణ్ణి " బంగారూ"
అంటూ ప్రేమతో పలకరింపు...
"సనాతన సారధి " పత్రిక
నెలకొల్పి
తన మధుర భాష్యాలను
ప్రపంచానికి
అందించారు.. సత్య సాయి
అంతర్జాతీయ స్థాయిలో పేద
వారికి
ఉచిత వైద్యం
సత్య సాయి విశ్వ విద్యాలయంలో
ఉన్నత విలువలతో విద్యాదానం
"సత్య సాయి సుజల కాంతి "
పథకం తో
రాయల సీమ దాహార్తి తీర్చిన
అపర భగీరథుడు సత్య సాయి
"ప్రతీ మానవుని హృదయంలో
ప్రేమ దీపాలు వెలిగించాలి"
అంటారు సత్య సాయి
ఆయన వెలిగించిన దీపాలను
కొండెక్క కుండా కాపాడటమే
సత్య సాయి కి
మనమిచ్చే ఘన నివాళి.




కొత్తపల్లి కృష్ణారావు
ఫార్మసీ ఆఫీసర్
ఖమ్మం
8897467671

9581419999
ఉదయం
WWW.METROUDYAM.COM

## అడ్డుకట్ట వేద్దాం ఫాస్ట్ ఫుడ్ కు



చిరు వ్యాపారాలకు జీవనోపాధి
మన అనారోగ్యానికి పునాది
జిహ్వ చాపల్యంతో దాటుతాము మన పరిధి
చూడగానే వాటికి మనం బందీ
ఆనక జబ్బు చేస్తే మనోవ్యాధి
పడాల్సింది మనమే కదా ఇబ్బంది
ఫాస్ట్ ఫుడ్ చూడగానే నోరూరుతుంది
నోరు చేసిన తప్పుకి శరీరం బాధపడాల్సి
ఉంటుంది
తెలుసుకోము పోషకాల పాళ్ళు తక్కువన్నది
సోడియం, చక్కెర పాళ్ళు ఎక్కువన్నది
ఉంటుంది వాటి మీదనే మనకు మక్కువన్నది
అయినా రాజీ పడకుండా తినేస్తాము దాని మీద పడి
తిన్న తర్వాత కడుపులో అసలు పని మొదలవుతుంది
జీర్ణ వ్యవస్థను దెబ్బతీస్తుంది మెదడు పనితీరు మందగిస్తుంది
మన ధ్యాస మొత్తం కడుపు మీదనే ఉంటుంది
ఊబకాయం వచ్చి ఇబ్బంది పెడుతుంది
అన్ని రోగాలకు ఆహ్వానం పలికినట్టు అవుతుంది
తినేటప్పుడు ఎంతో ఆనందంగా ఉంటుంది
ఇంటి తిండే ఎంతో మంచిగా ఉంటుంది
మంచిది కాదని తెలిసినా మన మనసు అటే
లాగుతుంది
ఎంత చెప్పినా ఈ పాడు మనసు వినకుంటుంది
చేతులు కాలాక కాని ఆకులు పట్టుకున్న చందం
అవుతుంది
నోటిని అదుపులో పెట్టుకుంటేనే ఆరోగ్యం
మనదవుతుంది
లేకుంటే ఫాస్ట్ ఫుడ్ సాక్షిగా మన శరీరం రోగాల
పాలవుతుంది



పేరు:- రవీంద్రబాబు అరవా ఊరు:- హైదరాబాద్

## కత్తేత్తుకున్నారు:

9581419999
ఉదయం
WWW.METROUDYAM.COM

కలాలెన్నో కొన్నారు!
విష సిరాలెన్నో
నింపుకున్నారు!
పౌరుషాలెన్నో
ఆరబోసుకున్నారు!
కవిత్వాలెన్నో
రాసుకున్నారు!
నీతులెన్నో
వల్లేసుకున్నారు!
కానీ
కత్తులేత్తుకున్నారు!
కత్తులెట్టుకున్నారు!
కత్తేత్తు కున్నారు!
ప్రేమకావ్యాలు
పక్కన పడేశారు
ముసుకులు తీసి
విషలున్న మనిషిలా
నిలబడ్డారు!
ఇంతకాలం
కత్తులెత్తుకున్నారు!
కత్తేత్తుకున్నారు!
ఆపదొచ్చిందని
కాదు
అవసరాలు
తీర్చనందుకు?
కత్తేత్తుకున్నారు!
నిజమైన స్వభావం
మాదిదంటూ
నీతి బోధల
టీవీషోల
భక్తి ఛానళ్ల
రీఛార్జిలు
ఆపేసుకున్నారు
పగ ప్రతికారాలే
రోజుల తరబడి
ఆహారంగా
భుజించారు
వారిచ్చ
స్వభావాలు
ఇట్లే వదిలేస్తూ
నడిబజార్లో
ఖరీదైన
అన్యాయాన్ని
కొనుక్కున్నారు
మానవ స్వభావ
నగ్నాలు
ఎంత గట్టివో
నాకు
ఇప్పుదార్ధమైంది
ఇంతకాలం
ప్రేమెట్టుకున్నందుకు
గట్టి గాయాలాడ్డాయి
ఇలా
అసుర
మానవ స్వభావలకు
అమాయకంగా
వాపోయాను
నా చెంత నటించేవారు
లేకుంటే
ఒకింత వాస్తవం
బయలుపడేది
మానవ జీవితంలో
నటించేవారు
లేకుంటేనే
నిజమైన
వ్యక్తి
ఆవిష్కరించ
పడతాడు
యదార్ధంగా
జీవించేవారు
నటించే
వారికి
దూరంగా
వుంటారు
జైహింద్



డాక్టర్: కందుల
సుధాకర్ తెలంగాణ
కేసరి సేవారత్న,
సోషల్
రిఫార్మర్
స్వర్ణనంది
అవార్డు
గ్రహీత
మానవ
విలువల సందేశకుడు
ఖమ్మం జిల్లా
9390708322.

## అల్పసంతోషి

9581419999
ఉదయం
WWW.METROUDYAM.COM

"మగాడు అల్పసంతోషి" అంటారు
అది నిజమేకదా !

ఫోన్‌లో మాట్లాడటం అంటే
"హలో.... పని అయిందా?
సరే.... బై!"
ఒక్క నిమిషంలో కథ ముగింపు!

వారం రోజుల టూర్ అంటారా?
రెండు జతల బట్టలు, ఒక బ్యాగ్
అంతే...
మిగతా ప్లాన్? "అక్కడ
చూసుకుందాం!"

ఇతరుల దుస్తులు చూసి
ఈర్ష్య పడే టైమ్ లేదు
తన బట్టలు సౌకర్యంగా ఉంటే
చాలు!


నిన్న వేసిన ప్యాంట్?
ఇంకా క్లీన్ గానే ఉంది కదా!
మరేం కావాలి?
చాలా సుస్పష్టం.

షాపింగ్ అంటే
అరగంటలోనే ఫినిష్
"ఇది బాగుంది తీసుకుందాం"
అంతే, కథకి క్లైమాక్స్!

హెయిర్ స్టైల్?
ఏళ్లు గడిచినా అదే
బట్టతల ఐతే ఇంకా బాగుంది
"టెన్షన్ ఫ్రీ లైఫ్!"

శుభకార్యాలకైనా
ఆహ్వానం కోసం ఎదురు చూడడు
"భార్యకు వచ్చిన పిలుపే
ఇంటికి వచ్చిన పిలుపు" అనుకుని
అనుబంధాలను నిలబెట్టే వాడు

సూటిగా చెప్పాలంటే
మగాడి ఆనందం
పెద్ద విషయాల్లో కాదు
చిన్న చిన్న కంఫర్ట్‌ల్లో దాగుంది !



రామడుగు వేణుగోపాల్
దోహా , ఖతార్ (మంథని)

## మానవ సంతోషాలు

నింగికేగిసే కోరికల సుడిగుండంలో
నిన్ను నీవు పాతుకుపోతే
నీలిమేఘాలు వర్షంలా వర్షించినా
ఏమి ప్రయోజనం..

మనసుని క్షోభ పెట్టకుండా
మనిషి ఉల్లాసంగా ఉండగలిగితే
మానవ రూపం సార్ధకమే
నవ్వుల పువ్వుల జీవితమే..

అర్ధంపర్ధం లేని ఆలోచనలు
అహంతో కూడిన నిట్టూర్పులు
విసర్జించ గలిగితేనే నీలో
ఆనందజ్యోతులు అలుముకొను..

ఆకాశమంతెత్తు ఎదిగినా అవనినొదిలి
యుద్ధం చేయాలనీ చూడకు
మనసులోని మధుర స్వప్నాలు చెదిరిపోయి
మానవత్వాని మంటకలపకు..



డా.ప్రసాదు
యంవివి(సాదు)

కల్లూరు, ఖమ్మం
జిల్లా.

## "మస్తిష్క నిక్షిప్తానికి పుస్తకాలు "

9581419999
ఉదయం
WWW.METROUDYAM.COM

-విలువలకు అద్దం పుస్తకాలు,అధ్యయనం పరిశోధనలకు,మూలకం
-విజ్ఞానార్జనకు మూలం వివేచన,ఆలోచన, సుసంభద్ధీకరణకు నారుమడి, బ్రహ్మ ముడి,
-సమస్యల విషవాలయాన్ని నివృత్తి చేసే హైబ్రిడ్ విత్తనాలు
-సంస్కారం, సభ్యత, శిక్షణ, సుశిక్షిణ, శిక్ష, రక్ష,లక్ష్యము, కక్ష్యకు మార్గం..
-ఉన్నత స్థాయి ఎదుగుదలకు మెట్లు, ఆర్ధిక శక్తుల కేంద్రీకరణకు గేట్లు పుస్తకాలు..
-జీవితంలో తలదించుకుని చదువు, నిన్ను తల ఎత్తుకునేలా చేస్తుంది పుస్తకం,
-వివేకాన్ని,నడవడికను పెంచి,పంచి బ్యూరో క్రట్లగా చేస్తుంది నేస్తం,
-విద్యారంగంలో సాంకేతిక పరిజ్ఞానంలో మార్పులకు శ్రీకారం చుట్టింది పుస్తకాలు,
-అవినీతి రహిత సమాజం,కోసం అక్షరం ముద్రణ ప్రక్రియకు పుస్తకాలు చదవడం అవశ్యం,
-హృదయ భాష కోసం,మనసు శ్వాస కోసం, భాషా, భావ, -ఆర్ధిక దారిద్ర్యాన్ని దూరం చేసి, అక్షరజ్యోతి కోసం పుస్తకాలుకు లేదు ప్రత్యామ్నాయం,
-మస్తిష్క నిక్షిప్తానికి పుస్తకాలు చదవాలి,విడదీయలేని జ్ఞానానికి నే కట్టిన పుస్తే
-పుస్తకాలు,
చరిత్ర పునరావృతానికి, పుస్తకాలు సాక్ష్యాలు, హిస్టరీ మిస్టరీ గా మిగలకుండా, డిస్ట్రీ నీరుగా, క్యాలరీస్గా పుస్తకాలు..
-అనుభవ వినియోగానికి పాత శాసనాలు,ఆరోగ్యానికి యోగాసనానికి పుస్తకం అవసరం,
-అధికారం కోసం అర్రులు చాచే ఆసనాలు, వ్యసనాల ప్రతికూలత తొలగింపుకు పుస్తకాలు కావాలి.. రావాలి.. -వైయక్తిక లక్షణాలు, వ్యక్తిత్వ వికాసం కోసం అక్షరం పుస్తకం రూపంలో ఉండాలి, నియంత్రణ లేని జీవితాలు గాలిపటాలుగా ప్రజలుకు తెలియాలి,
-విద్య లేని వాడు వింత పశువు అన్నది ఒక రోజు మాట,విద్య కలవాడు సంతలో పశువుగా మారకుండా ఉండాలంటే పుస్తకాలు సాక్ష్యాలు,
-అవిద్య అవ్యవస్థలుగా మారకుండా, విద్య మిధ్య లా ఉండకుండా పుస్తకాలు ఆఫ్లైన్లో ఉండాలి,
-గ్రంథాలయాలు,విద్యాలయాల్లో పుస్తకాలు సురక్షితంగా, భద్రత కల్పించాలని అర్ధులు, విద్యార్థిని విద్యార్థులు, మేధావి, అధ్యాపక,సాంస్కృతిక, సారస్వత,ప్రజా, కార్మిక సంఘాల వారికి అందుబాటులో ఉంచాలి..





-చందు. ఆంజనేయులు విశ్రాంత ప్రాచార్యులు సామాజిక విశ్లేషకులు..

## అపురూప అనురాగ బంధం!

ఒకరిపై ఒకరికి అవ్యాజమైన ప్రేమ!
తనువులే వేరు మనసు ఇద్దరిదీ ఒకటే!
ఒకరికి ఒకరు తోడూ నీడా!
పాల కలిసిన నీరులా ఒకటిలా!
అదీ సీతా రాముల అనురాగ బంధం!

వెడలు చున్నాడు రాముడు కానలకు!
మును ముందె సిద్ధం పయనానికి సీతమ్మ!
కష్టాల వేళ పతి వెంట సతి!
కంది పోవునని సీతను వారింప యత్నించిన
రామయ్య ప్రేమ!
అదీ సీతా రాముల అనురాగ బంధం!

అరణ్య వాసం. సీతాపహరణం!
కంటికి మిన్నుగా ఇరువురి కన్నీటి
ధారా పాతం!
అనుకోని ఎడబాటు సతీ వియోగం
రామభద్రుని వ్యాకులం!
లంకేశుని బందీ సీతమ్మ ఉద్వేగ
మానస విచారగ్రస్త!
అదీ సీతా రాముల అనురాగ బంధం!

కన్నెత్తి చూడని పర పురుషుని
వైభవం! సీతమ్మ సౌశీల్యం!
భోగలాలస వివర్జనం, రామయ్య
అనవరత సీతా అన్వేషణ!
ప్రకృతి శోకించింది సీతారాముల
హృదయ విదారక వియోగబాధకు!

9581419999
ఉదయం
WWW.METROUDYAM.COM

కారణ జన్ములు
ఇక్కట్ల పాలైనారు!
పెరిగిన దూరాలు
[illegible]
హృదయాలు!
అదీ సీతా రాముల అనురాగ బంధం!

సీతారాముల దాంపత్యం నాటికీ నేటికీ
ఏనాటికీ జగతికి ఆదర్శం!



రచన: బాచిరాజు
సత్యనారాయణ రావు,(బా.
స.రా) విజయవాడ.

# చిత్రోదయం

# దిల్ రాజ్ నిర్మాతగా సల్మాన్ మూవీ



### పూజా కార్యక్రమాలతో ప్రారంభం

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్, టాలీవుడ్ దర్శకుడు వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ చిత్రం అధికారికంగా ప్రారంభమైంది. ప్రముఖ నిర్మాత దిల్ రాజు నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ శుక్రవారం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా విడుదలైన ప్రత్యేక వీడియో సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వైరల్ అవుతోంది. షూటింగ్ ప్రారంభంపై స్పందించిన సల్మాన్ ఖాన్, ఈ భారీ యాక్షన్ ఎంట్టంల్గ÷నర్‌ను వచ్చే ఏడాది ఈద్ పండుగ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలిపారు. సినిమా విడుదలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ నిరాశ చెందవద్దు. మీ అంచనాలకు తగ్గట్టుగానే ఈ సినిమా ఉంటుంది అని అభిమానులకు హామీ ఇచ్చారు. ప్రతి ఏడాది ఈద్ సందర్భంగా ఆయన సినిమాలు విడుదలై భారీ




విజయాలు సాధించడం తెలిసిందే. ఈ సినిమాలో సల్మాన్ సరసన లేడీ సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటిస్తున్నారు. తెలుగు చిత్రసీమలో విజయవంతమైన సినిమాలతో గుర్తింపు పొందిన వంశీ పైడిపల్లి ఈ సినిమాతో హిందీ చిత్రసీమలో అడుగుపెడుతున్నారు. సల్మాన్ ఖాన్ ఇమేజ్‌కు తగ్గట్టుగా యాక్షన్, భావోద్వేగాల మేళవింపుతో కథ సిద్ధం చేసినట్లు సమాచారం. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ చిత్రాన్ని అత్యంత భారీ వ్యయంతో నిర్మిస్తున్నారు. ఉన్నత సాంకేతిక ప్రమాణాలతో, ప్రేక్షకులను ఆకట్టుకునే యాక్షన్ సన్నివేశాలతో సినిమా



రూపొందనుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. బాలీవుడ్ స్టార్ హీరో, టాలీవుడ్ హిట్ దర్శకుడు కలయికలో వస్తున్న ఈ చిత్రం అభిమానుల్లో భారీ అంచనాలు రేకెత్తిస్తోంది. ఈద్ విడుదల లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఈ సినిమా, సల్మాన్ ఖాన్ కెరీర్‌లో మరో విజయవంతమైన చిత్రంగా నిలుస్తుందా అన్నది ఆసక్తికరంగా మారింది. కాగా, గత కొన్నాళ్లుగా సల్మాన్ ఖాన్ హిట్స్ అందించలేక నిరాశలో ఉన్నారు.టాలీవుడ్ డైరెక్టర్‌తో చేస్తున్న సినిమాతో అయిన మంచి హిట్ అందుకుంటాడా అనేది చూడాలి.


# క్రీడోదయం


## ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చిన సన్ రైజర్స్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సగం దశను పూర్తి చేసుకుంది. రెండో దశ మ్యాచ్‌లు ఆరంభం కానున్నాయి. దాంతో లీగ్ మరింత రసవత్తరంగా మారనుంది. వారం వారం గడిచే కొద్ది ప్లే ఆఫ్స్ సమీకరణాలు ఆసక్తికరంగా మారడం ఖాయం. ప్రస్తుతానికి ప్లే ఆఫ్స్ రేసు అయితే ఆసక్తికరంగా మారింది. పంజాబ్ కింగ్స్ ఆడిన 6 మ్యాచ్‌ల్లో 5 విజయాలు.. ఒక రద్దుతో 11 పాయింట్లతో లీగ్ టేబుల్లో టాప్ ప్లేస్‌లో ఉంది. ఇక రాజస్థాన్ రాయల్స్ 7 మ్యాచ్‌ల్లో 5 విజయాలు.. రెండు ఓటములతో 10 పాయింట్లతో రెండో స్థానంలో.. ఆర్సీబీ 6 మ్యాచ్‌ల్లో 4 విజయాలు.. రెండు ఓటములతో 8 పాయింట్లతో మూడో స్థానంలో.. సన్ రైజర్స్ హైదరాబాద్ 7 మ్యాచ్‌ల్లో 4 విజయాలు.. 3 ఓటములతో 8 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉన్నాయి. అయితే ఈ నాలుగు జట్లే ప్లే ఆఫ్స్‌కు చేరతాయనే గ్యారెంటీ లేదు. ప్రస్తుతానికి 10 జట్లకు కూడా ప్లే ఆఫ్స్ అవకాశాలు ఉన్నాయి. అయితే కేకేఆర్, లక్నో సూపర్ జెయింట్స్, ముంబై ఇండియన్స్ జట్లు ప్లే ఆఫ్స్ చేరాలంటే మిగిలిన 7 మ్యాచ్‌ల్లో కనీసం 6 గెలవాలి. ప్రస్తుతానికి ఈ మూడు జట్లు ప్లే ఆఫ్స్ చేరడం చాలా కష్టం. ఇక పంజాబ్ కింగ్స్ మిగిలి ఉన్న 8 మ్యాచ్‌ల్లో 3 మ్యాచ్‌ల్లో గెలిచినా ప్లే ఆఫ్స్ చేరుతుంది.ఇక సన్ రైజర్స్ హైదరాబాద్ విషయానికి వస్తే ప్లే ఆఫ్స్ ఊరిస్తోంది. ఆరంభంలో ఓటములతో సీజన్‌ను ఆరంభించినా.. హ్యాట్రిక్ విజయాలతో ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చింది.సన్ రైజర్స్ హైదరాబాద్ ప్రస్తుతానికి 7 మ్యాచ్‌ల్లో 4 విజయాలు.. 3 పరాజయాలతో 8 పాయింట్లతో లీగ్ టేబుల్లో 4వ స్థానంలో ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్, చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్‌లతో ప్లే ఆఫ్స్‌కు గట్టి పోటీ ఉంది. పంజాబ్ కింగ్స్, రాజస్తాన్ రాయల్స్, ఆర్సీబీ జట్లు టాప్3లో వెళ్లినా.. నాలుగో స్థానం కోసం సన్ రైజర్స్, చెన్నై, గుజరాత్, ఢిల్లీ జట్ల మధ్య గట్టి పోటీ అయితే ఉంది. ఇతర జట్లపై ఆధారపడకుండా నేరుగా ప్లే ఆఫ్స్ చేరాలంటే సన్ రైజర్స్ హైదరాబాద్ కనీసం 16 పాయింట్లు సాధించాల్సి ఉంటుంది. అంటే మరో 8 పాయింట్లు కావాలి. అంటే నాలుగు విజయాలు. మిగిలి ఉన్న 7 మ్యాచ్‌ల్లో కనీసం 4 మ్యాచ్‌ల్లో నెగ్గితేనే ప్లే ఆఫ్స్‌కు చేరుతుంది. 5 లేదా అంతకంటే ఎక్కువ మ్యాచ్‌ల్లో గెలిస్తే టాప్ 2లో నిలుస్తుంది.అలా కాకుండా 7 మ్యాచ్‌ల్లో మూడింటిలో నెగ్గితే మాత్రం అప్పుడు ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. 14 పాయింట్లతో ప్లే ఆఫ్స్ చేరాలంటే టాప్ 2లో నిలిచిన జట్లు డామినేషన్ చూపించాలి. అదే సమయంలో సన్ రైజర్స్ హైదరాబాద్ నెట్ రన్ రేట్ కూడా బాగుండాలి. కానీ, ఇది చాలా కష్టం. సన్ రైజర్స్ హైదరాబాద్ ప్లే ఆఫ్స్ చేరాలంటే 4 మ్యాచ్‌ల్లో తప్పక గెలవాలి. ఇక సన్ రైజర్స్ హైదరాబాద్ తన తదుపరి మ్యాచ్‌ల్లో రాజస్థాన్ రాయల్స్ (ఏప్రిల్ 26న), ముంబై ఇండియన్స్ (ఏప్రిల్ 29న), కేకేఆర్ (మే 3న), పంజాబ్ కింగ్స్ (మే 6న), గుజరాత్ టైటాన్స్ (మే 12న), చెన్నై సూపర్ కింగ్స్ (మే 18న), ఆర్సీబీ (మే 22న) ఆడనుంది. కేకేఆర్, పంజాబ్ కింగ్స్, ఆర్సీబీలతో జరిగే మ్యాచ్‌లను ఉప్పల్ వేదికగా ఆడనుంది.

## అభిమానులతో సచిన్ బర్త్ డే సెలబ్రేషన్స్





భారత క్రికెట్ దిగ్గజం సచిన్ తెందుల్కర్ శుక్రవారం (ఏప్రిల్ 24) 53వ పుట్టినరోజు జరుపుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో ముంబ యిలోని ఆయన నివాసం వద్దకు పెద్ద ఎత్తున అభిమానులు చేరుకున్నారు. సచిన్?కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అభిమానుల సమక్షంలో సచిన్ సచిన్ కేక్ కట్ చేశాడు. ఈ వేడుకలో ఆయన సతీమణి అంజలి కూడా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో సచిన్ వీరాభిమాని సుదీర్ కూడా హాజరయ్యారు. మరోవైపు, సోషల్ మీడియాలో సచిన్?కు బర్త్? విషెస్ వెల్లువెత్తాయి. ప్రముఖులు, సెలబ్రిటీలు, ప్రస్తుత, మాజీ క్రికెటర్లు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.సచిన్ కుమారుడు అర్జున్ తెందుల్కర్ తన తండ్రికి శుభాకాంక్షలు చెప్పాడు. అయితే ప్రస్తుతం అర్జున్ ఐపీఎల్ ఆడుతున్నాడు. అతడు లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ జట్టుతో ఉన్నాడు. దీంతో తండ్రిని స్వయంగా కలువలేకపోయాడు. అందుకే ఆన్‌లైన్‌లోనే తండ్రికి శుభాకాంక్షలు చెప్పాడు. ఈ వీడియోను లఖ్?నవూ సూపర్ జెయింట్స్ తమ ఎక్స్ అకౌంట్‌లో షేర్ చేసింది.

# ముంబై ఇండియన్స్ ఓటమికి 3 ప్రధాన కారణాలు..

ఐపీఎల్ 2026లో లీగ్ స్టేజీ 33వ మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ 103 పరుగుల భారీ తేడాతో ముంబై ఇండియన్స్ ను ఓడించింది. ముంబైలోని వాంఖడేలో జరిగిన మ్యాచులో మొదట బ్యాటింగ్‌కు దిగిన సీఎస్కే 207 పరుగులు చేసింది. ఈ వేదికలో ఈ టార్గెట్ ఛేదించడం అంత కష్టమేమీ కాకపోయినప్పటికీ, ముంబై ఇండియన్స్ కేవలం 104 పరుగులకే ఆలౌట్ అయింది. ఐపీఎల్ చరిత్రలో పరుగుల పరంగా ముంబైకి ఇది అతిపెద్ద ఓటమి కాగా, మరోవైపు చెన్నైకి అతిపెద్ద విజయం కావడం విశేషం. జస్‌ప్రీత్ బుమ్రా తొలి పవర్ ప్లేలో వికెట్లు తీయలేకపోయాడు. ఆ తర్వాత కెప్టెన్ హార్దిక్ పాండ్యా బౌలింగ్‌కు వచ్చినప్పటికీ భారీగా పరుగులు ఇచ్చుకున్నాడు. హార్దిక్ పాండ్యా తన 2 ఓవర్లలో 38 పరుగులు ఇచ్చాడు. గత మ్యాచులలో సైతం హార్దిక్ అన్ని విభాగాల్లో నిరాశపరుస్తున్నాడు. వాంఖడే పిచ్ బ్యాటర్లకు అనుకూలం. దీనిని సంజు శాంసన్ పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని అద్భుత సెంచరీ బాదాడు. సంజూ శాంసన్‌ను అవుట్ చేయడానికి ముంబై బౌలర్ల వద్ద ఎటువంటి వ్యూహం కనిపించలేదు. స్పిన్నర్ మిచెల్ సాంట్నర్ ప్రభావం చూపలేకపోయాడు. శాంట్నర్ 4 ఓవర్లలో 11 ఎకానమీతో 44 పరుగులు ఇచ్చాడు.ముంబై ఇండియన్స్ ఘోర పరాజయానికి హార్దిక్ పాండ్యా కెప్టెన్సీ వైఫల్యం కూడా ఒక కారణం. ప్రధాన బౌలర్ల కంటే ముందే తనకు తాను ప్రాధాన్యత ఇచ్చుకోవడం ముంబై కొంపముంచింది. గత మ్యాచ్‌లలో కూడా అతడి బౌలింగ్ వల్ల ఎలాంటి ప్రయోజనం కలగలేదు. తాను ఒక బ్యాటింగ్ ఆల్ రౌండర్ అని, తన ప్రాధాన్యత బ్యాటింగ్ మీద ఉండాలని హార్దిక్ అర్థం చేసుకోలేకపోతున్నాడు. పాండ్యా బౌలింగ్‌లో 38 పరుగులు ఇవ్వగా, బ్యాటింగ్‌లో కేవలం 1 పరుగు మాత్రమే చేశాడు. ముంబై జట్టులో ఇద్దరు ప్రధాన బ్యాటర్లు డకౌట్ కావడం దెబ్బతీసింది. వాంఖడేలో రెండో ఇన్నింగ్స్ సమయంలో




మంచు ప్రభావం చూపింది. అటువంటి పరిస్థితుల్లో 208 పరుగుల లక్ష్యం ముంబైకి పెద్ద విషయం కాదు. కానీ ముంబై జట్టు 104 పరుగులకే ఆలౌట్ అయింది. డానిష్ మలేవర్ తన ఓవర్ తొలి బంతికే అకీల్ హొసేన్ బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు. తర్వాతి ఓవర్లో క్వింటన్ డికాక్ ముఖేష్ చౌదరి బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. తల్లి చనిపోయినా ఆట పట్ల నిబద్ధతను చాటుతూ ముఖేష్ చౌదరి ప్రేక్షకుల మనసులు గెలుచుకున్నాడు. 11 పరుగుల వద్ద ముంబైకి మరో దెబ్బ తగిలింది. మరో బ్యాటర్ నమన్ ధీర్ కూడా అకీల్ హొసేన్ బౌలింగ్‌లో అవుటయ్యాడు. 200కు పైగా టార్గెట్ ఛేదించే క్రమంలో మంచి ఆరంభం కావాలి. కానీ ముంబై జట్టులో అలా జరగకపోవడం ఓటమికి ప్రధాన కారణమైంది. సూర్యకుమార్ యాదవ్ (36), తిలక్ వర్మ (37) నాలుగో వికెట్‌కు 73 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. వీరు ఔటయ్యాక ముంబై జట్టు పేకమేడలా కూలిపోయింది. 84 పరుగుల వద్ద నాలుగో వికెట్ పడగా, 104 పరుగుల వద్ద 10వ వికెట్ కోల్పోయింది ముంబై. అంటే కేవలం 20 పరుగుల వ్యవధిలో పటిష్ట ముంబై జట్టు 7 వికెట్లు కోల్పోయింది. హార్దిక్ పాండ్యా (1), షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ (0), శార్దూల్ ఠాకూర్ (6) విఫలమయ్యారు. సీఎస్కే బౌలర్లు అకీల్ హొస్సేన్ 4 ఓవర్లలో 17 పరుగులు ఇచ్చి 4 వికెట్లు తీయగా, నూర్ అహ్మద్ 2 వికెట్లు సాధించాడు. వాంఖడే చరిత్రలో తొలిసారిగా ఒకే మ్యాచ్‌లో స్పిన్నర్లు 9 వికెట్లు తీశారు.

Edited, Published and Owned by Lakshmi Narayana.B and printed at Dohil Publications. #B 28/07, R.G.K. Apartments, All India Radio Station Lane, Bellary Road, Kurnool - 518003.A.P.And Published from # B 28/07, R.G.K. Apartments. All India Radio Station Line Bellary Road, Kurnool - 518 003. A.P. Editor Lakshmi Narayana. B Reg. No. APTEL/2013/51636. Email.telugudailyudayam.gmail.com, dohilpublications@gmail.com, Web:www.metroudayam.com, Cell: +91-916-000-3999, +91-916-000-4999, +91-916-000-5999.